# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY NEWS PAPER

తెలంగాణ, సంపుటి : 3 సంచిక :350 మంగళవారం 15- 10-2024 పేజీలు : 12, వెల : 3 - PUBLISHED FROM Hyderabad, Nalgonda, Karim Nagar, Warangal, Khammam,Vijayawada,Vishakhapatnam, Tirupathi





# కలుషిత నీటితో

## ఇద్దరి ప్రాణాలు పోవడం బాధాకరం

### ఆందోల్ అలయ్ బలయ్‌లో మాజీమంత్రి హరీష్ రావు



సంగారెడ్డి,అక్టోబర్14**తెలంగాణ కెరటం**

సంగారెడ్డిలో కలుషిత నీటితో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అందోల్‌లో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విజయరామరాజు, అల్లం నవాజ్ రెడ్డి వంటి ముఖ్య నాయకులను కోల్పోవడం నిజంగా ఎంతో బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పార్టీకి చేసిన సేవలను ఎప్పటికీ మర్చిపోమంటూ వారికి నివాళుర్పించారు. అలయ్ బలయ్ పండుగ మన తెలం గాణ ఉద్యమంలో ఎంతో స్ఫూర్తిని నింపిం దన్నారు. పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి, ప్రకృతిని పూజించే పండుగలు మన ఆత్మగౌరవానికి ప్రతీకలన్నారు. అన్ని కులాల వారు కలిసి బతుకమ్మ పండగను పంచుకోవడం, గ్రామాలు అంతా జమ్మి పెట్టుకుని అలయ్ బలయ్ చేసుకోవడం నిజంగా మన సంప్రదాయమన్నారు. కేసీఆర్ పాలనలో ఎలాంటి ఇబ్బందులు ఉండేవి కావని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సంగారెడ్డి లో కలుషిత నీటితో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం ఎంతో

## సాయిబాబాకు ఘనంగా నివాళి



- గన్‌పార్క్ వద్ద నివాళి అర్పించిన ప్రముఖులు
- అనంతరం గాంధీ ఆస్పత్రికి బాడీ అప్పగింత

# ప్రధాని మోడీతో అతిషి భేటీ

## సిఎంగా బాధ్యతలు చేపట్టాక కలిసినట్లు వెల్లడి



న్యూఢిల్లీ,అక్టోబర్14 **తెలంగాణ కెరటం**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆప్ సీనియర్ నేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషిసోమవారంనాడు కలుసుకున్నారు. ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఆమె ప్రధానిని కలుసుకున్నారు. సమావేశం ఎజెండా ఏమిటనేది మాత్రం వెంటనే తెలియలేదు. ఢిల్లీ ముఖ్యమంత్రి నివాసం కేటాయింపుపై లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు, ప్రభుత్వానికి మధ్య మాటల యుద్ధం నడుస్తున్న తరుణంలో ప్రధానితో అతిషి సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రధానిని ఢిల్లీ సీఎం కలుసుకున్నట్టు పీఎంఓ ఒక ట్వీట్‌లో ధ్రువీకరించింది. అయితే ఇంతకు మించిన సమాచారం ఏదీ తెలియజేయలేదు. ప్రధానితో సమావేశమైనట్టు 'ఎక్స్' వేదకగా అతిషి తెలిపారు. ఢిల్లీ అభివృద్ధికి, సంక్షేమానికి కేంద్రం సహకరిస్తుందని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. ఎక్సైజ్ పాలసీ కుంబకోణంలో ఐదు నెలల జైలు అనంతరం బెయిలుపై విడుదలైన అరవింద్ కేజ్రీవాల్ తన సీఎం పదవికి రాజీనామా చేయడంతో అతిషి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు.



## కొండా సురేఖ వ్యాఖ్యలపై కెటిఆర్ పరువు నష్టం

- పరువుకు భంగం కలిగించినందుకు కఠిన చర్యలు తీసుకోవాలి
- 18వ తేదీకి వాయిదా వేసిన నాంపల్లి కోర్టు

హైదరాబాద్,అక్టోబర్14 తెలంగాణ కెరటం

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మీద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం దావాపై నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టులో సోమవారం విచారణ జరిగింది. తదుపరి విచారణను కోర్టు ఈ నెల 18వ తేదీకి వాయిదా వేసింది. ఈ నెల 18న కేటీఆర్‌తో పాటు నలుగురు సాక్షులు బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, తుల ఉమ, దాసోజు శ్రవణ్ స్టేట్‌మెంట్లను కోర్టు రికార్డు చేయనుంది. తన పేరు ప్రతిష్టలకు భంగం


మిగతా 2లో


# పల్లె పండుగలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం కావాలి

- ◆ ప్రజలతో... ప్రజలచే... ప్రజల కోసం చేస్తున్న గొప్ప అభివృద్ధి పండుగ
- ◆ 30 వేల పనులు, రూ.4,500 కోట్ల నిధులతో ముందడుగు
- ◆ సంక్రాంతి నాటికి పనులు పూర్తయ్యేలా ప్రణాళిక
- ◆ అన్ని శాఖల సమన్వయంతో పనులు జరగాలి
- ◆ అధికార యంత్రాంగం బాధ్యతగా మెలగాలి
- ◆ గత ప్రభుత్వ హయాంలో పంచాయతీరాజ్ మంత్రి ఎవరో కూడా తెలియని దౌర్భాగ్యం
- ◆ నిధుల మళ్లింపు ఎలా, ఎక్కడికి చేశారన్నది బ్రహ్మ పదార్థం అయిపోయింది
- ◆ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన అనుభవం రాష్టానికి వరం

- మోదీ దిశానిర్దేశం, కేంద్ర సాయంతో రాష్ట్రాభివృద్ధికి ముందడుగు
- కంకిపాడులో పల్లెపండుగ కార్యక్రమంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, ప్రసంగించిన ఉపముఖ్యమంత్రివ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్




విజయవాడ అక్టోబర్ 14 **తెలంగాణ కెరటం**

'రాజకీయాల్లో ప్రజల మన్ననలు పొందడం, వారి కోసం పాలకులతో పోరాడటం సులభమే కావొచ్చు. పరిపాలన చేతికొచ్చాక ప్రజల అభిమానం చూరగొనడం, వారి సంక్షేమాన్ని, అభివృద్ధిని జాగ్రత్తగా ముందుకు నడిపించడంలోనే అసలైన నాయకత్వం దాగుంటుంది. గ్రామగ్రామాన నేటి నుంచి వారం రోజులుపాటు సాగే పల్లె పండుగ కార్యక్రమం ఇంత నిండుగా జరుగుతుంటే మదిలో ఆనందంగా ఉంది. ఎన్నికల ముందు కూటమి జట్టుగా ముందుకు వెళితేనే రాష్ట్రాభివృద్ధి పరుగులు తీస్తుందని నేను నమ్మి తీసుకున్న నిర్ణయం సరైందే అనిపిస్తోంద'ని



## మోండాలో ముత్యాలమ్మ వాగ్రహాం ధ్వంసం

- స్థానికుల ధర్నాతో కుమ్మరిగూడలో ఉద్రిక్తత
- ఆలయాన్ని సిపితో కలసి సందర్శించిన కిషన్ రెడ్డి


వివరాలు 2లో




## ఇష్టారాజ్యంగి ఇసుక దోపిడీ

- ఉచితం పేరుతో టిడిపి నేతల జేబుల్లోకి డబ్బు
- ట్విటర్ వేదికగా మరోమారు జగన్ విమర్శలు

# కలుషిత నీటితో ఇద్దరి ప్రాణాలు పోవడం బాధాకరం

(మొదటి పేజీ (తరువాయి)



బాధాకరమన్నారు. మిషన్ భగీరథ ద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వం సురక్షిత నీళ్లు అందించిందని.. కానీ, ఇప్పుడు ఆ పని కూడా సరిగా చేయడంలేదని ఆరోపించారు. రైతుబంధు లేదని.. బతుకమ్మ చీరెలు లేవని.. రుణమాఫీ కూడా జరుగలేదన్నారు. డిసెంబర్ 9, పంద్రాగస్టు కూడా ముగిసిందని.. ఇంకా రుణమాఫీ కాలేదన్నారు. మంత్రులు డిసెంబర్ 9కి రుణమాఫీ చేస్తామని చెబుతున్నారని.. కానీ, ఏడాది కాలం గడిచినా అమలు చేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ చేసింది జమ్మి పూజ కాదు.. రాబోయే పోరాటానికి హరీశ్‌రావు ఆయుధ పూజ చేశారు అని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. రాదనుకున్న తెలంగాణనే సాధించాం.. వచ్చిన తెలంగాణను కాపాడుకునేందుకు అందరం కలిసికట్టుగా పోరాటం చేయాలని రసమయి పిలు పునిచ్చారు. నా చిన్నతనం అంతా జోగిఎటలోనే సాగింది. స్థానికులతో ఆత్మీయ సంబంధాలు ఉన్నాయి. ఎంతో తిప్పలువడి తెలంగాణ సాధిం చుకున్నాం. ఇవాళ ఉద్యమ రోజులు మళ్లీ గుర్తుకు వస్తున్నాయి. బతుకమ్మ పండుగకు కేసీఆర్ బతుకమ్మ చీరలు పంపిణీ చేసేవారు. గత పదేండ్లలో దసరా, బతుకమ్మ పండుగలను గొప్పగా నిర్వహించుకున్నాం. ఇవాళ ఆ రోజుల్లేవు. ఈ ఏడాది బతుకమ్మ చీరలు ఇవ్వలేదు. ఇప్పుడు వాళ్లే కట్టుకుం టున్నారని కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి రసమయి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అలయ్ బలయ్ సందర్భంగా ఇవాళ జరిగింది జమ్మి చెట్టుకు పూజ కాదు. తెలంగాణ సాయుధ పోంాటానికి హరీశ్‌రావు ఆయుధ పూజ చేసిండు. ఈ ఆయుధాలను మళ్లా పట్టుకు దాం.. విడిచి పెట్టేది లేదు. రాదనుకున్న తెలం గాణనే సాధించాం. వచ్చిన తెలంగాణ కోసం కొట్లా డాలి. ఈ ఒక్క ఊరిలోనే దుఃఖం లేదు.. అన్ని ఊర్లలో ప్రజలు దుఃఖంతో ఉన్నారు. తెలం గాణను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. ఎవరితోనైతే కొట్లాడి తెలంగాణను సాధించామో.. ఇప్పుడు వాన్ని వెళ్లగొట్టే వరకు ఒక్కటిగా నిలబడాలని అందరూ ఆకాంక్షిస్తు న్నారు. హరీశ్‌రావు తెలంగాణ చుట్టు తిరుగుతున్నాడని రసమయి బాలకిషన్ పేర్కొన్నారు.

# కొండా సురేఖ వ్యాఖ్యలపై కెటిఆర్ పరువు నష్టం

కలిగించేలా మంత్రి కొండా సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో కేటీఆర్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం రాజకీయ లబ్ది కోసం నిరాధారమైన ఆరోపణలు చేశారని అందులో పేర్కొన్నారు. బీఎన్ఎస్ సెక్షన్ 356 కింద క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టును కోరారు. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై పరువు నష్టం దావా వేస్తానని కేటీఆర్ గతంలోనే లీగల్ నోటీసులు ఇచ్చారు. వారం రోజుల్లోగా బహిరంగ క్షమాపణ చెప్పాలని నోటీసుల్లో పేరొన్నారు. ఇచ్చిన గడువు ముగిసిన నేపథ్యంలో మంత్రిపై పరువు నష్టం దావా వేసినట్టు తెలిపారు. తాను ఐదోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని, తొమ్మిదేండ్లకు పైగా రాష్ట్ర మంత్రిగా పనిచేశానని పిటిషన్‌లో కేటీఆర్ పేర్కొన్నారు. ప్రస్తుతం సిరిసిల్ల నియోజక వర్గ ఎమ్మెల్యేగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నానని తెలిపారు. రాష్ట్రానికి ప్రపంచ దేశాలనుంచి పెట్టుబడులు సాధించేందుకు రాష్ట్రం తరఫున విదేశాల్లో జరిగిన అనేక సమావేశాలకు హాజరయ్యానని తెలిపారు. రాష్ట్ర పురోగతికి అంకితభావంతో పనిచేసి పలు సంక్షేమ పథకాల అమలుకు కృషి చేసినట్టు చెప్పారు. ఈ క్రమంలో పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు సైతం అందుకున్నట్టు పిటిషన్‌లో పేర్కొన్నారు. అలాంటి తనపై మంత్రి సురేఖ నిరాధార ఆరోపణలు చేశారని, ఆమె వ్యాఖ్యలు తన పరువుకు భంగం కలిగించేవిగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలకు సంబంధించి మీడియాలో వచ్చిన వార్తలను, సోషల్ మీడియాలోని కథనాలను, పలు టీవీ ఛానల్లో వచ్చిన వార్తలను పెన్‌డ్రైవ్‌లో నిక్షిప్తంచేసి కోర్టుకు సమర్పించారు. పత్రికల్లో వచ్చిన క్లిపింగ్‌లను, ఫోటోలను పిటిషన్‌కు జోడించి దాఖలు చేశారు. కొండా సురేఖ గతంలో కూడా ఇలాంటి అడ్డగోలు వ్యాఖ్యలు చేసి, ఎన్నికల సంఘంతో చీవాట్లు తిన్న విషయాన్ని కూడా పిటిషన్‌లో ప్రస్తావించారు. తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలను రాజకీయపరమైన వ్యాఖ్యలుగా మాత్రమే కాకుండా ప్రణాళికబద్ధంగా చేసిన కుట్రగా చూడాలని కేటీఆర్ తన పిటిషన్‌లోవిజ్ఞప్తి చేశారు. సురేఖ చేసిన వ్యాఖ్యలను పరిగణలోకి తీసుకొని, వాటి వెనుక ఉన్న నేరపూరిత దురుద్దేశాల పరిగణలోకి తీసుకొని, ఆమెకు చట్ట ప్రకారం శిక్ష వేయాలని కోర్టును కోరారు. కాగా అక్కినేని నాగచైతన్య, సమంత విడిపోవడానికి మాజీ మంత్రి కేటీఆర్ కారణమంటూ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఎంతటి సంచలనాన్ని సృష్టించాయో అందరికీ తెలిసిందే.

# సాయిబాబాకు ఘనంగా నివాళి

హైదరాబాద్,అక్టోబర్14 గన్‌పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద ప్రొఫెసర్ సాయిబాబా పార్థివ దేహానికి పలువురు నివాళులర్పించారు. అనంతరం ఇంటికి తరలించగా పలువురు నివాళి అర్పించారు. తదుపరి పార్థివదేహాన్ని గాంధీ ఆస్పత్రికి అప్పగించారు. అంతకుముందు గన్ పార్క్ వద్ద సీపీఐ నేత నారాయణతో పాటు పలువురు వామపక్ష నేతలు అంజలి ఘటించారు. సాయిబాబా అభిమానులు పెద్ద ఎత్తున అక్కడికి తరలివచ్చారు. కామ్రేడ్ సాయిబాబా అమర్‌రహే, లాల్ సలాం, ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. గన్‌పార్కు వద్ద 5 నిమిషాల సంతాప సమావేశం ఏర్పాటు చేస్తామని కుటుంబసభ్యులు, అభిమానులు కోరగా.. పోలీసులు నిరాకరించారు. సాయిబాబా పార్థివదేహాన్ని అంబులెన్స్‌లోనే ఉంచి నిర్వహిస్తామని చెప్పినా అనుమతి ఇవ్వలేదు. దీంతో సాయిబాబా అభిమానులు, పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. అనంతం సాయిబాబా భౌతికకాయాన్ని మౌలాలిలోని ఆయన నివాసానికి తరలించారు. పుస్తకాలు కాకుండా సమాజాన్ని చదివేవారు మేధావులని సీపీఐ నేత నారాయణ అన్నారు. సాయిబాబా అలాంటి వ్యక్తి అని కొనియాడారు. గన్‌పార్కు వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. సాయిబాబాను పదేళ్లు అన్యాయంగా జైల్లో నిర్బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు. దోషి ఎవరో తేల్చాలని సుప్రీంకోర్టు









న్యాయమూర్తికి లేఖ రాస్తామని నారాయణ చెప్పారు. సాయిబాబా భౌతిక కాయానికి మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కోదండరామ్ నివాళి అర్పించారు. జైలు నుంచి వచ్చిన కొన్నాళ్లకే సాయిబాబా మరణించడం బాధాకరమని హరీశ్‌రావు అన్నారు. సమాజంలో మార్పు, హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. హక్కుల కోసం పోరాడేవారిపై అక్రమ కేసులు పెట్టడం బాధాకరమన్నారు. సాయిబాబాపై కేంద్రం అణచివేత ధోరణితో వ్యవహరించిందని కోదండరామ్ తెలిపారు. ఆయన మృతికి కేంద్రం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ మౌలిక సూత్రాల అమలు కోసం సాయిబాబా పోరాడారని తెలిపారు. ప్రజాస్వామ్యవాదులంతా ఆయన నిర్బంధాన్ని ఖండించారని కోదండరామ్ గుర్తుచేశారు.

# మోండాలో ముత్యాలమ్మ వాగ్రహం ధ్వంసం



హైదరాబాద్,అక్టోబరు 14:సికింద్రాబాద్‌లోని మోండా మార్కెట్ సమీపంలోని కుమ్మరిగూడలో ముత్యాలమ్మ ఆలయంలో విగ్రహం ధ్వంసమైంది. దీంతో స్థానికంగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆలయంలో అమ్మవారి విగ్రహం ధ్వంసమైందని ఉదాయన్నే తెలుసుకున్న స్థానికులు పెద్ద ఎత్తున చేరుకొని ఆందోళన చేపట్టారు. దోషులను వెంటనే పట్టుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయని ప్రభుత్వం కఠినంగా ఉండాలని చెబుతున్నారు. సికింద్రాబాద్ మోండా మార్కెట్ సమీపంలోని కుమ్మరిగూడలో ముత్యాలమ్మ ఆలయం అమ్మవారి విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారు. ఈ విషయం తెలియడంతో ఆలయం వద్దకు పెద్ద సంఖ్యలో స్థానికులు చేరుకుని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు భారీగా మోహరించారు.

# పల్లె పండుగలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం కావాలి

(మొదటి పేజీ (తరువాయి)

ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రజల కోసం తీసుకునే ఏ నిర్ణయం అయినా వారి మధ్యనే జరగాలి.. వారితోనే జరగాలి.. వారి వల్లనే జరగాలి అన్నదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. ఎలాంటి గుట్టుమట్లకు తావివ్వకుండా పారదర్శకంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వారం రోజుల పాటు పల్లెల్లో నిర్వహించబోయే 'పల్లె పండుగ' కార్యక్రమాన్ని కంకిపాడులో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారం భించారు. కంకిపాడు, పునాదిపాడుల్లో చేయతలపెట్టిన పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 23వ తేదీన నిర్వహించిన గ్రామ సభల్లో 30 వేల పనులకు తీర్మానాలు చేశారు. ప్రజలంతా కలిసి తమ గ్రామాల్లో కావల్సిన అభివృద్ధి పనులను వారే తీర్మానించుకున్నారు. దీనిలో ప్రజా ప్రతినిధుల ప్రమేయం లేదు. పూర్తిగా ప్రజలు తీసుకున్న అభివృద్ధి పనులకు నేటి నుంచి వారం రోజులపాటు శంకుస్థాపనలు జరగనున్నాయి. సంక్రాంతి నాటికి పనులు పూర్తి కావాలన్నదే లక్ష్యం. కీలకమైన పనులన్నీ ఇప్పటికే గుర్తించాం. దానికి కలెక్టర్లు పరిపాలన ఆమోదాలు ఇచ్చారు. దీంతో పనులన్నీ మొదలుకానున్నాయి. ప్రతి పనికి సంబంధించి పూర్తి సమాచారం తెలుసుకునేలా సమాచార బోర్డులు ఏర్పాటు చేయనున్నాం. శంకుస్థాపన చేసిన దగ్గరే ఆయా పనుల పూర్తి వివరాలు దీనిలో ఉంటాయి. సామాన్యుడు సైతం సులభంగా పనులు, నిధులు, నాణ్యత తెలుసుకునేలా వీటిని ఏర్పాటు చేస్తున్నాం. పూర్తి పారదర్శకతతో పనులు జరగాలన్నదే ప్రధాన లక్ష్యం. ప్రజలంతా ఈ పనుల్లో భాగస్వామ్యం కావాలి.ప్రతిసారీ గత ప్రభుత్వాన్ని విమర్శించాలని అనుకోను కానీ...

గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసం మాత్రం కళ్ల ముందు కదలాడుతూనే ఉంటుంది. గత ప్రభుత్వంలో జరిగిన విధానం ఎలా ఉంది.. ఇప్పుడు జరుగుతున్న కూటమి ప్రభుత్వ విధానాలను ఎంత పారదర్శకతతో ఉన్నాయో ప్రజలకు చెప్పాలని భావిస్తాను. గత ప్రభుత్వంలో ప్రజలకు కనీసం పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎవరో కూడా తెలీని దౌర్భాగ్యం ఉండేది. అధికారులు, సిబ్బంది అనేది అసలు తెలీదు. ఇక గత ప్రభుత్వం అయిదేళ్ల కాలంలో గ్రామ సభలు నిర్వహించిన దాఖలాలు లేవు. ప్రజలు పనులు చేసేందుకు తీర్మానం కాదు కదా... పనులు చేయాలని, సమస్యలు పరిష్కరించాలని అర్జీ ఇచ్చినా పరిష్కరించిన దాఖలాలు లేవు. అసలు పంచాయతీరాజ్ నిధులు ఏమయ్యాయో కూడా తెలీదు. నేను ఈ శాఖ బాధ్యతలు తీసుకున్న తర్వాత అనేకసార్లు నిధుల మీద సమీక్షించినా గత ప్రభుత్వంలో నిధులు ఎలా, ఎటు వెళ్లాయనేది ఓ బ్రహ్మ పదార్థంలా కనిపించింది. కూటమి ప్రభుత్వంలో ప్రతి పని ప్రజలకు తెలియాలి. ప్రజలకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలనే నిర్ణయంతో గ్రామసభలను రికార్డు స్థాయిలో నిర్వహించాం. గ్రామాల్లో ప్రాధాన్యతలను బట్టి ఏం పనులు చేయాలో రాజకీయాలకు అతీతంగా ప్రజలు చేసిన తీర్మానాలతోనే ఇప్పుడు పనులు మొదలుపె డుతున్నాం.ప్రజలందరి బాగు కోసం బలమైన నాయకత్వం, అనుభవపూర్వక నాయకత్వం కావాల న్నదే నా ఆకాంక్ష. 2014 నుంచి నేను చెబుతున్నది ఇదే. ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన అనుభవం రాష్ట్రానికి వరం అవుతుంది అది రాష్ట్ర శ్రేయస్సుకు ఉపయోగపడుతుంది. ఇప్పుడు జరుగుతున్న పనులను చూస్తే గతంలో కూటమి కోసం నేను తీసుకున్న నిర్ణయం సరైందే అనిపిస్తుంది. కేంద్రం సహకరించడం రాష్ట్రానికి అదనపు బలం. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దిశానిర్దేశం, కేంద్ర సహకారంతో ముందడుగు వేస్తున్నాం. పాలనలో చంద్రబాబు పనితనం నాకు స్ఫూర్తి.


# ఇష్టారాజ్యంగ ఇసుక దోపిడీ

అమరావతి,అక్టోబరు 14: ఏపీలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానంపై మాజీ సీఎం వైఎస్ జగన్ మరోమారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఉచితంగా ఇసుక లభిస్తుందా అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిని ప్రశ్నించారు. ఇసుక కొందామంటే వైసీపీ ప్రభుత్వంలో కన్నా రెండింతలు అధికంగా ధర ఉందని తెలిపారు. తమ ప్రభుత్వంలో ఇసుక

విక్రయించడం ద్వారా రాష్ట్ర ఖజానాకు కనీసం డబ్బులైనా వచ్చేవని.. ఇప్పుడు అది కూడా లేదని అన్నారు. అందుకే చంద్రబాబునే అడుగుతున్నా రాష్ట్రంలో ఎక్కడైనా ఉచితంగా ఇసుక లభిస్తోందా? లభిస్తే ఎక్కడో చెప్పగలరా? మా ప్రభుత్వంలో రాష్ట్ర ఖజానాకు కనీసం డబ్బులైనా వచ్చేవి, ఇప్పుడు అది కూడా లేదు. అసలు ఇసుక కొందామంటేనే మా ప్రభుత్వంలో కన్నా రేటు రెండిం తలు ఉంది. ఎన్నికల్లో ఉచితంగా ఇసుకను ఇస్తామంటూ ఊరూరా డప్పువేసిన విషయాన్ని మరిచిపో యారా? ఇది ప్రజలను పచ్చిగా మోసం చేయడం కాదా? అధికార దుర్వినియో గంతో ఇసుక చుట్టూ ఒక మాఫియాను మీరు ఏర్పాటు చేయలేదా? భరించలేని రేట్లతో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారా? లేదా? అంటూ ప్రశ్నలు గుప్పించారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన మరుక్షణం నుంచే టీడీపీ, ఆ కూటమికి చెందిన పార్టీల నేతలు దోచేస్తున్నారు. కొండల్లా ఉండే ఇసుక నిల్వలు కొన్నిరోజుల వ్యవధిలోనే మాయం అయిపోయాయన్నదినిజంకాదా?2014 -19 మధ్య ప్రభుత్వ ఖజానాకు ఒక్క రూపాయి కూడా ఆదాయం రానీయకుండా పక్కా అవినీతి పథక రచనతో ఇసుకను దోచేసిన వ్యవహారం మళ్లీ ఇప్పుడు పునరావృతం అయ్యిందన్నది వాస్తవం కాదా? అధికారంలోకి వచ్చి 4 నెలలు అయినా ఇప్పటికీ స్పష్టమైన ఇసుక విధానం లేదు.

# భూ సమస్యను పరిష్కరించండి.

**పక్కన పేట గ్రామానికి చెందిన మహిళ తహసిల్దార్ రజనీకుమారికి వినతి పత్రం అందజేత.**



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 14:మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామానికి చెందిన కొందరు మహిళలు వారి భూమిని అదే గ్రామానికి చెందిన కొందరు దౌర్జన్యంగా తీసుకోవడం జరిగిందని రామాయంపేట తహసిల్దార్ రజనీ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని మహిళలు కోరారు.

## మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి దంపతులను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన అక్కన్నపేట బి ఆర్ ఎస్ నాయకులు.



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 14: మెదక్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి పద్మాదేవేందర్ రెడ్డి దంపతులను కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామ భారతీయ రాష్ట్ర సమితి అధ్యక్షుడు చిట్టిమల్లి నరేందర్ రెడ్డి, భారతీయ రాష్ట్ర సమితి నాయకుడు శ్రీకాంత్ సాగర్, శ్రావణ్ గౌడ్,పాపయ్యగారి నరసింహులు తదితరులు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి దంపతులకు దసరా శుభాకాంక్షలు తెలుపడం జరిగిందని అక్కన్నపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు చిట్టిమల్లి నరేందర్ రెడ్డి తెలిపారు.

## కార్యకర్తలతో సందడిగా మారిన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం.



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 14:దసరా పండుగ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి,జిల్లా పార్టీ అధ్యక్షురాలు కి పార్టీ శ్రేణులు,నాయకులు,

కార్యకర్తలు, దసరాపండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే అందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు.

## ప్రొఫెసర్ సాయిబాబా మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్**



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి అక్టోబర్ 14:
పౌరహక్కుల నేత, విప్లవ మేధావి ప్రొఫెసర్ జీ ఎన్ సాయిబాబా మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రొఫెసర్ సాయిబాబాను మతోన్మాద మోడీ ప్రభుత్వం ఏడు సంవత్సరాలకు పైగా మహారాష్ట్ర జైలులో నిర్బంధించిందని అన్నారు. 90 శాతం అంగవైకల్యం కలిగిన సాయిబాబాకు కనీసం వైద్య సదుపాయం కూడా కల్పించకుండా మానసిక, శారీరక ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. ఇటీవల జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత తాను ఏర్పాటు చేసిన ఆత్మీయుల సమావేశంలో సాయిబాబా మాట్లాడుతూ తనశక్తి మేరకు వ్యవస్థ మార్పుకు కృషి చేస్తానని అన్నారని గుర్తు చేశారు. సాయిబాబా నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుండె పోటుతో మరణించడం అత్యంత బాధాకరమన్నారు. సాయిబాబా మరణానికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన అన్నారు. సాయిబాబా మృతికి ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు సానుభూతిని తెలియజేశారు. దోపిడి వ్యవస్థ నిర్మూలనకై నూతన ప్రజాస్వామిక విప్లవ సాధన కొరకు, మతోన్మాద పాసిజానికి వ్యతిరేకంగా పోరాడటమే కామ్రేడ్ సాయిబాబాకి నిజమైన నివాళి అర్పించిన వాళ్ళమౌతామని ఆయన అన్నారు. వారి వెంట సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఈరి భూమయ్య, సీపీఐ మండల కౌన్సిల్ సభ్యులు గూడెపు సుదర్శన్, గజ్జల సురేందర్, మహేష్, వినయ్ రెడ్డి ఉన్నారు.


# ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14:
సోమవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ సమస్యలపై దరఖాస్తు దారుల అర్జీలను సమర్పించారు. ఆయా దరఖాస్తులను పరిశీలించి తగు చర్య నిమిత్తం సంబంధిత అధికారులను అందజేశారు. ప్రజా వాణి అనంతరం ఇందిరమ్మ కమిటీలు, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు, ప్రజావాణి పెండింగ్, ధాన్యం సేకరణ అంశాలపై అధికారులకు కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడం జరిగిందని తెలుపుతూ , గ్రామ స్థాయిలో, మున్సిపల్ వార్డ్ స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. అట్టి కమిటీల వివరాలు తెలుపుతూ సంతకం చేసిన జాబితాలు సమర్పించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల మేరకు సర్వే టీమ్ లు ప్రభుత్వ నిబంధనల మేరకు సర్వే త్వరితగతిన చేయాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులు పరిశీలన చేయాలని తెలిపారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గత వారం వరకు 18182 అర్జీలను రాగా వాటిని పరిశీలించి సంబంధిత అధికారులు 17,455 అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవడం జరిగిందని, మిగతా 727 అర్జీలలో 533 పెండింగులో ఉన్నాయని, 194 దరఖాస్తులు ఇతర శాఖలకు చెందినవి కాగా వాటిని ఆయా శాఖలకు బదిలీ చేశారని తెలిపారు. ఈ రోజున 49 అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. పెండింగ్ లో ఉన్న అర్జీలను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ధాన్యం సేకరణకు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆయా కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత మండల, జిల్లా స్థాయి అధికారులు పరిశీలించాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సి.ఈ. ఒ. చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీనే కార్యకర్తలకు అండగా ఉంటుంది.

**మెదక్ మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి.**




తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 14:
పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని మెదక్ మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షాలు పద్మ దేవేందర్ రెడ్డి  అన్నారు.మెదక్ జిల్లా హవెలిఘనపూర్ మండలం శమ్నాపూర్ గ్రామానికి చెందిన బీఅర్ఎస్ పార్టీ కార్యకర్త బుస్సా. సత్తయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు.అదే విధంగా మెదక్ మండలం రాజ్ పల్లి గ్రామానికి చెందిన మార్గం యాదగిరి  ఇటీవల విద్యుత్ షాక్ ప్రమాదంలో మరణించాడు. ఇద్దరికీ పార్టీ సభ్యత్వం ఉండటంతో ప్రమాద బీమా ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయల చొప్పున ఇద్దరికీ  రూ. 4,00,000/- విలువ గల పార్టీ ఇన్సూరెన్స్ చెక్కులను సత్తయ్య సతీమణి బుస్సా ముత్యాలుకు,యాదగిరి సతీమణి మార్గం లక్ష్మి  లకు సోమవారం నాడు పార్టీ కార్యాలయంలో అందజేశారు

.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్  పార్టీ సభ్యత్వం కలిగిన కార్యకర్తలకు ప్రమాద వశాత్తు ఏమైనా జరిగితే వారి కుటుంబానికి అండగా ఉండటానికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించారన్నారు.ఇంట్లో కుటుంబ పెద్దను కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల చెక్కుతో ఆర్థికంగా కొంత ఊరట కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు యం. దేవేందర్ రెడ్డి, హవెలిఘనపూర్ ఘనపూర్, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి,అంజగౌడ్, మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యమ్ లావణ్య రెడ్డి. మెదక్ మాజీ వైసీపీ మార్గం అంజనేయులు శమ్నాపూర్ మాజీ సర్పంచ్ లింగం,మాజీ వైస్ ఎంపీపీ రాధాకిషన్ యాదవ్, నాయకులు కిష్టయ్య, రాజు, శ్రీనివాస్,రామచంద్రారెడ్డి,సతీష్ రావు,రాజేశ్వర్ రావు,యువ నాయకులు వినయ్,అనిల్, హరీష్,చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలి.

**పోతాంశెట్టిపల్లిలో దుర్గామాతకు గాలి అనిల్ కుమార్ ప్రత్యేక పూజలు.**



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 14:
దుర్గమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలని, అమ్మవారి కృపా కటాక్షాలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్ గారులి అమ్మవారిని కోరుకున్నారు.ఆదివారం నాడు నర్సాపూర్ నియోజకవర్గం కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో పోచమ్మ గుడి దగ్గర ఏర్పాటు చేసిన దుర్గామాత నిమజ్జనోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి గుమ్మడికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆదిశక్తి,పరాశక్తి అయినటువంటి దుర్గామాతను నమ్ముకుంటే ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులాతుగుతారని అన్నారు. ఈ నిమజ్జన కార్యక్రమంలోతాజామాజీ సర్పంచ్ గడ్డమీది నాగరాణి నర్సింలు,తాజామాజీ ఎంపీటీసీ సాయిని భాగ్యలక్ష్మి సిద్దిరాములు,ఏడుపాయల్ మాజీ డైరెక్టర్ యాదగౌడ్,నాయకులు పుల్లబోయిన దుర్గేష్,గౌరిశంకర్, మల్లేశం,దయాకర్ గౌడ్, రాములు,యెగొండ, దుర్గామాత కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్జీలను పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలి





తెలంగాణ కెరటం 14 అక్టోబర్కామారెడ్డి ప్రతినిధి
ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ సమస్యలపై దరఖాస్తు దారుల అర్జీలను సమర్పించారు. ఆయా దరఖాస్తులను పరిశీలించి తగు చర్య నిమిత్తం సంబంధిత అధికారులను అందజేశారు. ప్రజా వాణి అనంతరం ఇందిరమ్మ కమిటీలు, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు, ప్రజావాణి పెండింగ్, ధాన్యం సేకరణ అంశాలపై అధికారులకు కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడం జరిగిందని తెలుపుతూ , గ్రామ స్థాయిలో, మున్సిపల్ వార్డ్ స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. అట్టి కమిటీల వివరాలు తెలుపుతూ సంతకం చేసిన జాబితాలు సమర్పించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల మేరకు సర్వే టీమ్ లు ప్రభుత్వ నిబంధనల మేరకు సర్వే త్వరితగతిన చేయాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులు పరిశీలన చేయాలని తెలిపారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గత వారం వరకు 18182 అర్జీలను రాగా వాటిని పరిశీలించి సంబంధిత అధికారులు 17,455 అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవడం జరిగిందని, మిగతా 727 అర్జీలలో 533 పెండింగులో ఉన్నాయని, 194 దరఖాస్తులు ఇతర శాఖలకు చెందినవి కాగా వాటిని ఆయా శాఖలకు బదిలీ చేశారని తెలిపారు. ఈ రోజున 49 అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. పెండింగ్ లో ఉన్న అర్జీలను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ధాన్యం సేకరణకు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆయా కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత మండల, జిల్లా స్థాయి అధికారులు పరిశీలించాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సి.ఈ. ఒ. చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంటారెడ్డి తిరుపతిరెడ్డి.



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 14:తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నేతగా బాధ్య తలు స్వీకరించిన మాజీ శాసన సభ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూ దన చారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బి ఆర్ ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి. ఈ సందర్భంగా మధుసూదనాచారి కి షాల్వాలు కప్పి, పూల బుచ్చమంద చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉన్నారు.

# ప్రభుత్వ అనుమతి లేకుండా సైరన్ బిగించిన వాహన యజమానులపై చర్యలు తీసుకుంటాం

- ప్రభుత్వ అనుమతి లేకుండా జిల్లాలో
- కొంతమంది వ్యక్తులు ప్రజా ప్రతినిధులు వారి
- సొంత వాహనాలకు పోలీస్ సైరన్ ఏర్పాటు
- చేసుకున్న వాహనాలపై నిన్న స్పెషల్ డ్రైవ్
- నిర్వహించి సైరన్స్ తీసివేయడం జరిగింది.లి
- సిద్దిపేట జిల్లా పరిధి స్పెషల్ డ్రైవ్ లో 22 వాహనాల పోలీస్ సైరన్ తొలగింపు
- ప్రభుత్వ అనుమతి లేకుండా సొంత వాహనాలకు పోలీస్ సైరన్ బిగించవద్దులి
- లి పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ










తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో కొంతమంది రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా వారి యొక్క సొంత వాహనాలకు పోలీస్ సైరన్ ఏర్పాటు చేసుకుని వాహనాలు నడుపుతున్నారని తన దృష్టికి వచ్చిందని తెలిపారు. నిన్న జిల్లాలోని పోలీస్ అధికారులు సిబ్బంది అట్టి వాహనాలను గుర్తించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందిస్పెషల్ డ్రైవ్ లో పోలీస్ సైరన్ (22) తీసివేయడం జరిగింది. ఇంకా కొన్ని వాహనాలకు ఉన్నట్లు సమాచారం ఉంది సంబంధిత వాహన యజమానులు పోలీస్ సైరన్ తీసివేయాలని సూచించారు.లేనియెడల స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహన యజమానులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పోలీస్ సైరన్ను వారి యొక్క స్వలాభం కోసం వాడుకొని దుర్వినియోగం చేస్తున్న వారిపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు.

పోలీస్ సైరన్ పోలీస్ డిపార్ట్మెంట్ వాహనాలకు, మరియు ఎమర్జెన్సీ అంబులెన్స్ కు కొంతమంది స్థానిక ఎమ్మెల్యే, యంపి, వీఐపీ, వీఐపీలకు మాత్రమే ఉంటుందని తెలిపారు. సామాన్య ప్రజా ప్రతినిధి కూడా పోలీస్ సైరన్ బిగించుకొని వారి ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సిద్దిపేట జిల్లాలో కార్ డెక్కర్ షాపు యజమానులకు హెచ్చరిక ఎవరైనా వచ్చి పోలీస్ సైరన్ బిగించమని చెబితే బిగించవద్దని తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అలా బిగించిన షాపు యజమానిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.చాలామంది మోటార్ సైకిల్ వాహనదారులు ప్రెస్ మరియు పోలీస్ అని ముందు వెనకాల రాసుకుని జిల్లాలో తిరుగుతున్నారు వాటిపై కూడా త్వరలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహనాలను క్షున్యంగా పరిశీలించి. నిజమైన ప్రెస్ వాళ్ళు ఎంతమంది ఉన్నారు. ఉంటే వారికి ఐడెంటి కార్డు మరియు అక్రిడేషన్ కార్డు ఉందా లేదా మరియు పోలీస్ అయితే పోలీస్ ఐడెంటి కార్డు ఉందా లేదా పూర్తి వివరాలు కనుక్కొని ఎలాంటి కార్డ్స్ లేని వారి వాహనాలను స్టిక్కర్ తీసివేయడం జరుగుతుందన్నారు. ఒకసారి తీసివేసిన తర్వాత మళ్లీ స్టిక్కర్ పెట్టుకుని తిరుగుతున్నట్లు మా దృష్టికి వస్తే వారిపై వారి వాహనాలను సీజ్ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ స్పెషల్ డ్రైవ్ లో సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, గజ్వేల్ అదనపు ఇన్స్పెక్టర్ ముత్యంరాజు, కొమరవెల్లి ఎస్ఐ రాజు, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, మరియు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.

**వివిధ సమస్యలపై ప్రజల నుండి 35 దరఖాస్తుల స్వీకరణ.**



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 14: సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్ల తో కలిసి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో కూడిన 35 దరఖాస్తులు.రైతు రుణమాఫీ-02, పింఛన్లు-01, 2%దీఎఖ%-01,ఇతర సమస్యలు-16 ప్రజావాణిలో వచ్చాయని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖలు పరిష్కరించాలని ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. దరఖాస్తు పరిష్కార వివరాలువెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, మండల పరిధిలోని సమస్య అయితే సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేయాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు,జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్,విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు సకాలంలో పరిష్కారం చూపాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి, ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ సూచించారు.సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల తో కలిసి ఆమె స్వీకరించారు. ప్రజావాణిలో భూ సమస్యలు, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో ప్రాధాన్యతను బట్టి సత్వరమే కొన్నింటిని పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టరు గరిమా నరుల, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. కాగా సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమానికి 30 అర్జీలు వచ్చినట్లు కలెక్టరేట్ ప్రజావాణి సిబ్బంది తెలిపారు.

# ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో శానిటేషన్ కార్యక్రమం పగడ్బందీగా అమలుచేయాలి. కలెక్టర్ రాహుల్ రాజ్.

## కలెక్టరేట్ కార్యాలయంలో ఫైల్స్ ఈ ఆఫీస్ విధానం అమలు

## మెదక్ జిల్లాలో ఇందిరమ్మ కమిటీలను రెండు రోజులలో ఏర్పాటు

## గ్రామ సభలు ఏర్పాటు ద్వారా అర్హులను గుర్తింపు.


## అధికారులు ఆదేశించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 14:దసరా సెలవుల అనంతరం ప్రభుత్వ, అన్ని సంక్షేమ పాఠశాలలు వసతిగృహాల్లో పునః ప్రారంభమవుతున్న తరుణంలో శానిటేషన్ పై చర్యలు చేపట్టాలి. జిల్లా కలెక్టర్ రాహు రాజ్ అధికారుల ఆదేశించారు. సోమవారం ప్రజావాణి అనంతరం జిల్లా అభివృద్ధి సంక్షేమంపై పలు శాఖల అధికారులకు సూచన చేస్తూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలకు అందించేందుకు అధికారులు చొరవ చూపాలని, దసరా సెలవులు ముగించుకుని జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలు వసతి గృహాలు ప్రారంభమవుతున్న తరుణంలో ఫ్రైడే డ్రై డే గా చేపట్టి పరిసరాల పరిశుభ్రత పై చర్యలు తీసుకోవాలని అన్నారు.కలెక్టరేట్ కార్యాలయంలో పలు శాఖలకు సంబంధించిన ఫైల్స్ ఈ ఆఫీస్ విధానం పగడ్బందీగా అమలు చేయనున్నట్లు. ప్రతి ఫైలు ఈ ఆఫీస్ ద్వారానే రావాలని మాన్యువల్ ఫైల్స్ చూడడం జరగదని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ప్రభుత్వ ఆదేశాలకు మేరకు జిల్లాలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటులో భాగంగా అకాల వర్షాల వలన కూలిన పోయిన ఇండ్లకు, మొత్తంగా ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలను గుర్తించి రిజర్వేషన్ ప్రతిపాదికన వారికి మొదటి ప్రాధాన్యత గా ఇందిరమ్మ ఇండ్లు. ప్రతి గ్రామ పంచాయతీ లో గ్రామ సభ పెట్టీ అర్హత గల లబ్ధిదారులను ఎంపిక చేసి కేటాయింపు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.గ్రామ పంచాయతీ,మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు.ముఖ్యంగా మండల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ కమిటీల మార్గదర్శకాలను చదవాలని సూచించారు ఇందిరమ్మ పథకం కింద ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇండ్లను కేటాయించినున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఎంపికైన లబ్ధిదారులకు మూడు దశల్లో ఐదు లక్షలను ప్రభుత్వం చెల్లించనుందని తెలిపారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టింది అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,జడ్పీ సీఈఓ ఎల్లయ్య,డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అశోక్ నగర్ 15 వార్డులోని షార్ట్ సర్క్యూట్, జరగడంతో వెంటనే విషయం తెలుసుకొని బాధితులను పరామర్శించిన, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా...



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షబ్బీర్ అలీ సూచన మేరకు, అశోక్ నగర్ 15%ష్ట్ర% వార్డులోని షార్ట్ సర్క్యూట్, జరగడంతో వెంటనే విషయం తెలుసుకొని పరామర్శించిన, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ కామారెడ్డి పట్టణంలోని అశోక్ నగర్ 15%ష్ట్ర% వార్డు కాలనీలో, లేట్ మహమ్మద్ నూరుల్లా, ఇంట్లో నిన్న రాత్రి జరిగిన షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు కాలిపడంతో ఆ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ వెంటనే స్పందించి, అధికారులతో మాట్లాడి, మా వంతు సహా సహకారాలు అందిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో.వార్డ్ కౌన్సిలర్, వనిత రామ్మోహన్, కాలనీవాసులు పాల్గొన్నారు...

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి**

**మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి**

తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి అక్టోబర్ 14, ఐకెపి కొనుగోలు కేంద్రం ద్వారా రైతుల నుండి వడ్లను కొనుగోలు చేసి సకాలంలో ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి అన్నారు.సోమవారం మర్కుక్ మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో ఐకెపి ద్వారా ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ˇన్నాలకు క్వింటాలకు 500 రూపా యల బోనస్ ఇస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐకెపి సిసి కవిత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్,ఉపాధ్యక్షులు ర్యాకం



యాదగిరి,మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి,మాజీ ఎంపీటీసీ ధనలక్ష్మి కృష్ణ,మాజీ ప్యాక్స్ వైస్ చైర్మన్ బాలరాజు,ఐకెపి నిర్వాహకులు సంతోష,కవిత నాయకులు,కిష్టారెడ్డి,కుంట సత్యం,రైతులు మొండి కరుణాకర్,ఎడమ కరుణాకర్, తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేత.







తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 14: మెదక్ జిల్లా రామాయంపేట మండలం శివాయిపల్లి గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అమ్మోల రమేష్, తండ్రి మృతి చెందిన విషయం తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ వారి కుటుంబానికి 5,000 ఆర్థిక సాయం చేయడం జరిగింది. వెంకటాపూర్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు నూలి వెంకటేశ్వర్ రావు తండ్రి మరణించిన విషయం తెలుసుకొని వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శించిచడం జరిగింది.

## ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి – డీఎస్పీ నల్లపు లింగయ్య




తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి,
సోమవారం డిఎస్పీ కార్యాలయంలో లిడీఎస్పీ ఎన్ లింగయ్య లి ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 05 మంది బాధితులు డిఎస్పీని కలిసి సమస్యలను తెలిపి అర్జీలు ఇవ్వడం జరిగింది. వారి సమస్యలను విన్న డీఎస్పీ సంబంధిత సిఐ, ఎస్ఐ పోలీసు అధికారులకు ప్రత్యక్షంగా ఫోన్ లో మాట్లాడి బాధితుల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ అధికారులు ముందస్తుగా బాధితుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించినచో చాలా వరకు జరగబోయే నేరాలను అరికట్టేందుకు ఆస్కారం ఉంటుందని తెలిపారు, బాధితులకు అండగా ఉండి న్యాయ సహాయం అందించడానికి పోలీస్ స్టేషన్ సిబ్బంది కృషి చేయాలన్నారు. బాధితుల ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు, బాధితుల ఫిర్యాదు మేరకు చేపడుతున్నా దర్యాప్తు పూర్వాపరాలను బాధితులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరియు సైబర్ నేరాలకు కంప్లైంట్ చేయడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుంచుకోవాలని అన్నారు.

## బీసీ కుల గణన చేయడానికి ప్రభుత్వం జీవోను విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన బీసీ సమాజ్..

### ఉమ్మడి జిల్లా బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్,


తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి,
బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన విషయంలో గత నాలుగు నెలల క్రితం ఓటర్ల జాబితా ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి అని ఆలోచన వచ్చినప్పటి నుండి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా చాలా జిల్లాలలో బీసీ సమాజ్ ఆధ్వర్యంలో సభలు, సమావేశాలు పెడుతూ సమగ్ర కుల గణన ను చేసిన తర్వాతనే స్థానిక సంస్థలకు వెళ్లాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు... అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటిస్తూ కుల గణన చేసిన తర్వాత 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే ఎన్నికలకు వెళ్తామని ప్రకటించిన విషయాన్ని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జనాల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వం సమగ్ర కులగణన కు జీవోను విడుదల చేసేటట్లు చేయడంలో బీసీ సమాజ్ పాత్ర చాలా కీలకమని శ్రీనివాస సాగర్ అన్నారు..బిసి ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ చిరంజీవులు, కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ కుల గణన చేయాలని, 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని వాళ్ళు చేసిన ఎన్నో కార్యక్రమాలు, దీక్షలలో బీసీ సమాజ్ తరపున పాల్గొనడం జరిగిందన్నారు..పిసిసి అధ్యక్షుడు హెూదాలో మహేష్ కుమార్ గౌడ్ బీసీ బిడ్డగా ఈరోజు సమగ్ర కుల గణన కు జీవో జారీచేయడం వెనక కృషి అపారమని, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఆలోచన విధానానికి




రూపకల్పన చేసి, ఆయన హామీని నిలబెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సమగ్ర గణన జీవోను విడుదల చేయడం పట్ల బీసీ సమాజ్ వర్షం వ్యక్తం చేసింది...వివిధ కుల సంఘ పెద్దలు మాట్లాడుతూ రాహుల్ గాంధీ నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుల గణనకు జీవోను తీసుకొచ్చి 60 రోజుల్లో రిపోర్టు ఇవ్వాలని తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పిసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, పద్మశాలి సంఘం జిల్లా ఆధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, జాంగ్రడ సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్ , బీసీ జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న ముదిరాజ్ , సినియర్ న్యాయవాది మద్దూరి కృష్ణ, పద్మశాలి సంఘం నాయకుడు సుకుమార్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం, దేవరకద్ర నియోజకవర్గ బీసీ సమాజ్ కన్వీనర్ బి .శేఖర్, బీసీ సమాజ్ సభ్యులు తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు..

## మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దసరా అలైబాలై లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మదేవేందర్ రెడ్డి.

### పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే.




తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 14:దసరా పండగ సందర్భంగా మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులతో కార్యకర్తలతో అలై బలై శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన అందరిని మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా అందరిని ప్రత్యేకంగా పలకరిస్తూ పార్టీ శ్రేణులకు నాయకులకు కార్యకర్తలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలపడం కార్యకర్తల్లో ఎంతో సంతోషాన్ని నింపింది. అనంతరం కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారు, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అతిపెద్ద పండగ దసరా పర్వదినాన అందరికీ గుర్తొచ్చేది పాలపిట్ట, జమ్మిచెట్టు అన్నారు. అలయ్ బలయ్ సందర్భంగా అందరినీ కలుసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, మాజీ చిల పరిషత్ అధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, జయరాజ్ భీమరి.కిషోర్, ఆర్కే శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ చంద్రకళ, మాయమల్లేశం, మెదక్ నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు అంజాగౌడ్,సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి,పట్లోరి రాజు,మెదక్ పిఎసిఎస్ చైర్మన్ హన్మంత్ రెడ్డి, నాయకులు లింగరెడ్డి,కిష్టయ్య,సాయిలు, రాజు, మెహన్, పాపయ్య, మహమ్మద్, రామచంద్ర రెడ్డి, నరేందర్ రెడ్డి,షేక్ రెడ్డి,సంజీవ రెడ్డి,మేకల సాయిలు,లింగం, సతీష్ రావు, రాజేశ్వరరావు, సాయిలు,రాజు,శివ,కిరణ్, శ్రీకాంత్ సాగర్,వినయ్,భువన్, సుభాష్,వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.



టీపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్.
సెక్రటేరియట్లో బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకముగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రాంచందర్ గౌడ్,రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు చూసి రాష్ట్ర ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి చేకూర్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ కమిటీలు వేయడం చాలా సంతోషమని ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ అన్ని వర్గాల ప్రజలు మా ప్రియతమ నేత రేవంత్ రెడ్డికి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి యువ నేత మెదక్ ఎమ్మెల్యే డాక్టర్, మైనంపల్లి రోహిత్ రావుకి మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావుకి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## జిల్లాలోని మిల్లర్లు త్వరితగతిన బియ్యం అందజేయుటకు సి డబ్ల్యూ సి, ఎఫ్ సి ఐ గోదాం అందుబాటులోకి తీసుకువచ్చాం.

### అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.





తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 14:సోమవారం మెదక్ పట్టణంలో సి డబ్ల్యూ సి గోదామును జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మిల్లర్లు ఎ.ఫ్సీ.ఐకు బియ్యం అంద జేయడం ప్రతిసారి వారి నుండి సమస్యల ఉత్పన్న మవుతున్న సందర్భంలోఈ సమస్య నుండి బయటపడ ందుకు.జిల్లాలో సి డబ్ల్యూ సి గోదాం నిర్మించుకొని సోమవారం ప్రారంభిం చుకోవడం జరిగిందన్నారు.జిల్లాలోని మిల్లర్లు త్వరితగతిన బియ్యం అందజేయుటకు,జిల్లాలో మిల్లర్లకు ఇచ్చిన ధాన్యం రికవరీ కూడా చాలా సులభతారం కావడానికి ఈ గోదాం సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. ఈ ప్రారం భోత్సవ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరా అధికారి సురేష్ రెడ్డి,జిల్లా మేనేజర్ హరికృష్ణ ఎఫ్ సి ఐ అధికారులు,మిల్లర్లు పాల్గొన్నారు.

## ఆటపాటలతో దుర్గామాత ఉత్సవాలు.

### పులి చేరుకుంటలో నిమజ్జనం చేసిన యువకులు.



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 14:మెదక్ జిల్లా రామాయంపేట మండలం తొనిగండ్ల, అక్కన్నపేట, రామయంపేట, ఝాన్సీ లింగాపూర్, లక్ష్మాపూర్, కాట్రియాల, దామరచెరువు, కోనాపూర్, రాయిలాపూర్, ప్రగతి ధర్మారం, శివాయ పల్లి, సుతార్ పల్లి, ఆర్ వెంకటాపూర్ గ్రామాలలో ఘనంగా దుర్గామాత ఉత్సవాలను జరుపుకున్నారు. ఆదివారం ఊరేగింపు ప్రారంభించి సోమవారం పలు చెరువులలో అమ్మవారినీ నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు, యువతులు, పెద్దలు ఆటపాటలతో అమ్మవారిని నిమజ్జనం చేశారు.

## నూతన ఉపాధ్యాయులకు మంగళవారం కౌన్సెలింగ్ ద్వారా పాఠశాలల కేటాయింపు.


### డీఈవో గోవిందరాజులు.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 14):నాగర్ కర్నూలు జిల్లాకు నూతనంగా ఎంపికై వచ్చిన ఉపాధ్యాయులకు మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించి జిల్లాలో ఉపాధ్యాయ ఖాళీల ఆధారంగా అవసరమైన పాఠశాలలకు నూతన ఉపాధ్యాయులను భర్తీ చేయనున్నట్లు నాగర్ కర్నూల్ డి ఈ ఓ గోవిందరాజులు సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. డీఎస్సీ 2024 లో సెలెక్ట్ కాబడి ఈనెల 9' వ తేదీన హైదరాబాదులో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకున్న నూతన ఉపాధ్యాయులు మంగళవారం అనగా ఈనెల15వ తేదీన నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించబోయే ఉపాధ్యాయ కౌన్సెలింగ్ కు ఉదయం 9.00 గంటలకు ఎంపిక కాబడి నియామక పత్రాలు అందుకున్న నూతన ఉపాధ్యాయులు తమతమ సర్టిఫికెట్స్ తో పాటు ఒరిజినల్ ఆర్డర్ కాపీని తీసుకొని నిర్ణీత సమయంలో హాజరు కాగలరని ఆయన సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లాకు నూతనంగా ఎంపికై మొత్తం 210 మంది నూతన ఉపాధ్యాయులను జిల్లాలో ఖాళీల ఆధారంగా అవసరమైన విద్యార్థుల సంఖ్యను ప్రామాణికం ఆధారంగా పాఠశాలలకు ఉపాధ్యాయుల భర్తీ ప్రక్రియను నిర్వహించనున్నట్లు డీఈవో తెలిపారు. 129 మంది ఎస్జిటి ఉపాధ్యాయులు, 13 మంది భాష పండితుఉపాధ్యాయులు,66 మంది వివిధ సబ్జెక్టుల




స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు, ఇద్దరు వ్యాయామ ఉపాధ్యాయులకు ఖాళీగా ఉన్న ఆయా పోస్టుల భర్తీ ప్రక్రియను జిల్లా డీఎస్సీ సెలక్షన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ బాదావత్ సంతోష్ గారి అధ్యక్షతననిర్వహించనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం. గోవిందరాజులు నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

# రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మార్కెట్ పాలక వర్గం పైన ఉంది : ప్రభుత్వ విప్ ,ఎంఎల్సీ




తెలంగాణ కెరటం అక్టోబర్ 14 దర్మపురి నియ్జెజక వర్గ ప్రథినిది రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ చూసుకోవల్సిన బాదృత మార్కెట్ పాలక వర్గం పై ఉన్నదని ప్రభుత్వ విప్ దర్మపురి ఎంఎల్ ఏ అడ్లూరి లక్ష్మన్ కుమార్ ఎల్ ఎల్సి తాటిపర్తి జీవన్ రెడ్డిలు పేర్కొన్నారు సొమవారం జగిత్యాల జిల్లా ధర్మపురి మార్కెట్ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగగా ముఖ్యఅథితులుగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మాజీ దర్మపురి ఆలయ చైర్మన్ రాష్ట్ర కాంగ్రెష్ పార్టి నాయకులు జువ్వాడి కృష్ణరావు పదవిప్రమాన స్వీకారోత్సవంకు హాజరైనారు ఈ సందర్భంగా నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్,వైస్ చైర్మన్ సంగ నర్సింహులు మరియు డైరెక్టర్ల చేత జిల్లా మార్కెట్ అధికారి ప్రమాణ స్వీకారాన్ని చేయించారు,అనంతరం నూతనంగా నియామకమైన పాలకవర్గ సభ్యులను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్ ,ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెష్ పార్టి నాయకులు దర్మపురి ఆలయ మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణరావు లు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా ఎంఎల్సి జీవన్ రెడ్డి మాట్లాడుతూతెలంగాణ ఉద్యమం అనంతరం మనం పొందాలనుకున్న ఫలాలు పొందంలో జాప్యం జరిగిందని,వాటిని తిరిగి సాధించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్ళడం జరుగుతుందనీ, ఈ ప్రాంత సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ ముందుండటం జరుగుతుందని,ఎమ్మెల్యే గా గెలిచిన అనంతరం పాలనను నన్ను మరిపించే విధంగా కొనసాగించడం జరుగుతుంది,రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మార్కెట్ పాలక వర్గం పైన ఉంటుందనీ,ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనీ,దేశంలో బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఎక్కడైనా రుణమాఫీ అమలు చేశారా అని,కేవలం కాంగ్రెస్ పాలిత ప్రాంతంలోనే రైతు రుణమాఫీ చేయడం జరిగిందని,చేగ్యం బాధితులకు వారి పరిహారం అందించడం,గత ప్రభుత్వంలో సాధ్యం కాలేదని నైట్ కాలేజ్ ని తిరిగి ప్రారంభించిన ఘనత ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ గారికే చెందుతుందనీ ఈ సందర్భంగా తెలిపారు.ప్రభుత్వ విప్ దర్మపురి ఎంఎల్ ఏ అడ్లూరి లక్ష్మన్ కుమార్ మాట్లాడుతు గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అరాచక పాలనలో రైతులు తీవ్రంగా ఇబ్బందులకు గురికావడం జరిగిందని, గత ప్రభుత్వంలో ఈ ప్రాంతానికి మంత్రిగా ప్రాతినిధ్యం వహించిన కొప్పుల ఈశ్వర్ కనీసం ఇక్కడి రైతుల గురించి ఆలోచించలేదని,రైతులను కట్టింగ్ పేరుతో నిలువునా రైస్ మిల్లర్లు దోచుకుంటుంటే మంత్రి హొదాలో కనీసం స్పందించలేదని,కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే 2 లక్షల రూపాయల రుణాలను మాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు రుణాలను మాఫీ చేసి చూపించామని,జగిత్యాల జిల్లాకు సంబంధించి 80 శాతం వరకు రుణమాఫీ పూర్తి చేయడం జరిగిందని,మిగిలిన 20 శాతం రైతులకు రుణాలకు మాఫీ చేసి తీరుతామని, ఈ ప్రాంత ఇరిగేషన్ విషయంలో కూడా ఇప్పటికే సంబంధిత శాఖ మంత్రి ని కలిసి వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని,త్వరలోనే పత్తిపాక రిజర్వాయర్ ను పూర్తి చేసి రైతాంగానికి నీటిని అందిస్తామని,లిఫ్ట్ లకు కూడా మరమ్మతులు పూర్తి చేయించి తిరిగి వాడుకలోకి తీసుకురావడం జరిగిందని, రోళ్ళ వాగు ప్రాజెక్ట్ కూడా అంచనా వ్యయం పెంచి నప్పటికీ దాన్ని గత ప్రభుత్వంలో పూర్తి చేయలేకపోయారని,దాన్ని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని ఎవ్వరికీ ఎటువంటి అవసరం ఉన్న నేరుగా నన్ను కలవచ్చని ఈ సందర్భంగా తెలిపారు అనంతరం కాంగ్రెష్ పార్టి రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణరావు మాట్లాడుతు నూతన మార్కేట్ పాలక వర్గం రైతులకు మంచి సేవలందించి మంచిపేరు సంపాదించాలని కోరుతు నూతనంగా దర్మపురి మార్కెట్ కమిటి చైర్మన్ గా పదవి ప్రమాణం చేసినా చిలుముల లావణ్య లక్ష్మన్ వైస్ చైర్మన్ సంగ నృసింహులు మరియు పాలక వర్గ కమిటి సభ్యులను అబినందిస్తు కృతగ్ణతలు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు









# ప్రొఫెసర్ సాయిబాబా అంత్యక్రియల్లో పాల్గొన్న బీఎస్పీ నేత శ్రీనివాస్



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి అక్టోబర్ 14 :
విప్లవ మేధావి, ప్రొఫెసర్ సాయిబాబా అంత్యక్రియలు సోమవారం హైదరాబాదులో జరిగాయి. ఈ అంత్యక్రియలకు చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన బీఎస్పీ
జిల్లా నాయకుడు ముచ్చాల శ్రీనివాస్ హాజరై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పీడిత ప్రజల కోసం పరితపించి అంగవైకల్యంతో ఉండి కూడా సమాజ మార్పు కోసం ఎంతో కృషి చేశారని ఆయన మరణం చాలా బాధాకరమని అన్నారు. ఆయన స్ఫూర్తితో యువత సమాజ మార్పుకై పనిచేయాలని కోరారు. సంతాపం ప్రకటించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఆదిలాబాద్ బిజెపి జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీపాయల శంకర్ సభ్యత్వ నమోదు రివ్యూ మీటింగ్ నిర్వహించారు.

మెదక్ జిల్లా నుండి తరలి వెళ్లిన బిజెపి జిల్లా నాయకులు.



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 14: భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాయల్ శంకర్ బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్నిరివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ మీటింగ్ లో జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, జిల్లా సభ్యత్వ ఇంచార్జ్ డాక్టర్.మురళీధర్ గౌడ్ రాగి రాములు,జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, రాజేందర్, రఘువీర్ రెడ్డి,నందా రెడ్డి బండి.సత్యనారాయణ, శ్రీనివాస్,సతీష్, రాజు, చంద్రశేఖర్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.ం

# వేలంపాటలో రికార్డు సృష్టించిన దుర్గామాత ముక్కుపుడక



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 14):
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం భద్ర గ్రామాల్లో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ప్రతిష్టించిన దుర్గామాత తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇచ్చింది. సోమవారం అమ్మవారి ముక్కుపుడక వేలంపాటలో రికార్డు ధర పలికింది. పలువురు భక్తులు పోటాపోటుగా వేలంలో పోటీపడి వేలం పాట పాడారు. అనంతరం దూరం సురేష్ ఎనిమిది లక్షల పదివేల రూపాయలకు అమ్మవారి ముక్కుపుడకను వేలంలో దక్కించుకున్నారు.

అమ్మవారి చీరల వీర్యం ద్వారా 5 లక్షల 53 వేల రూపాయల ఆదాయం వచ్చినట్లు నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మవారి చీరలు ముక్కుపుడక వేలంపాటలో లక్షల్లో ఆదాయం రావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

# నల్లమల క్రీడాకారులు గ్రామస్థాయి నుంచి రాష్టస్థాయికి ఎదగాలి

ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 14):నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం వంగరోనిపల్లి గ్రామంలోని దసరా పండగ సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. గత కొద్ది రోజులుగా నిర్వహించిన ఈ టోర్నమెంటును సోమవారం చివరి రోజున గెలుపొందిన జట్లకు ప్రథమ ,ద్వితీయ బహుమతులతో పాటు మనీ ప్రైస్ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలలో యువకులు నల్లమల్ల నుంచి గ్రామస్థాయితో పాటు రాష్ట్రస్థాయికి యువకులు వివిధ టోర్నమెంట్లో పాల్గొని దేశానికి కీర్తి ప్రతిష్టలు తేవాలని క్రీడాకారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలు,స్థానిక ప్రజాప్రతినిధులు ,క్రీడాకారులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# అమ్మవారి చీరల వేలం 1,50,000 వేల ఆదాయం



తెలంగాణ కెరటం అచ్చంపేట (అక్టోబర్ 14): అచ్చంపేట పట్టణంలోని శ్రీరామ్ నగర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి మండపం వద్ద శ్రీ దేవిని శరన్నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి నవరాత్రులలో అమ్మవారికి కట్టించిన చీరల వేలం పాటలో కాలనీ వాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు చీరల వేలంపాట ద్వారా 1,50,000 వేల రూపాయలు నగదు వచ్చిందని సంఘం సభ్యులు తెలిపారు. అమ్మవారికి వడి బియ్యం పక్కం చేసి అన్నదానం నిర్వహించారు అనంతరం వెయ్యి మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు కోట యాదగిరి, బిల్లకంట శేఖర్, ముల్గర బాలరాజ్, దత్తం యాదయ్య, వెంకటేష్ ,ఆవంచ శేఖర్, కిషోర్, వికాస్, కళ్యాణ్, సోను తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 14
మర్పల్లి మండలంలోని వివిధ గ్రామాలలో సభ్యత్వ నమోదు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ మోహన్ రెడ్డి జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల లక్ష్మయ్య మహిళా మోర్చా అధ్యక్షులు అన్నపూర్ణ చంద్రశేఖర్ పాల్గొనడం జరిగింది..

తెలంగాణ కెరటం
TELANGANA KERATAM


# దామగుండం లో రాడార్ స్టేషన్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రికి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 14
జేఏసీ నాయకులు గీత , ఆనంద్ , మల్లేష్ , శ్రీనివాస్ , శ్రీనివాస్ నాయక్ , వెంకటయ్య , నర్సింలు , రాములు మాట్లాడుతూ ప్రభుత్వం పునర్ ఆలోచన చేయాలని ప్రభుత్వాని కోరడం జరిగింది.
దామగుండం ఫారెస్ట్ రిజర్వ్‌లో 2,900 ఎకరాలకు పైగా ఈస్టర్న్ నేవల్ కమాండ్ (ఇండియన్ నేవీ)చే ప్రతిపాదిత "ప్రాజెక్ట్ %ూవీదీజు=% వెరీ లో ఫ్రీక్వెన్సీ (%ూఖీ%) రాడార్ స్టేషన్, దీని కోసం పర్యావరణ క్లియరెన్స్ మరియు ఫారెస్ట్ క్లియరెన్స్ కోసం మేము మా తీవ్రమైన ఆందోళనలను వ్యక్తం చేయాలనుకుంటున్నాము. 2016 మరియు 2017లో కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ద్వారా ఆమోదించబడింది. ప్రాజెక్ట్ అధికారికంగా 15 అక్టోబర్ 2024న ప్రారంభించబడుతుంది. అందరికీ తెలిసినట్లుగా, దామగుండం రిజర్వ్ ఫారెస్ట్ ఒక ముఖ్యమైన పర్యావరణ జోన్, విభిన్న వృక్షజాలం, జంతుజాలం ??మరియు హైదరాబాద్ ప్రాంతంలో వరద నియంత్రణకు అవసరమైన బఫర్. "జాతీయ భద్రత"కు సంబంధించిన కారణాలను ఉటంకిస్తూ, పేర్కొన్న ప్రాజెక్ట్ యొక్క పర్యావరణ ప్రభావ అంచనా (%జు×ూ%) నివేదిక బహిరంగపరచబడలేదని మేము చాలా ఆందోళనతో గుర్తించాము. మన దేశం యొక్క భద్రతా అవసరాలను మేము పూర్తిగా అర్థం చేసుకున్నప్పటికీ, ఈ ప్రాజెక్ట్ యొక్క పర్యావరణ ప్రభావాలకు సంబంధించి ప్రజలకు పారదర్శకత మరియు జవాబుదారీతనం లేకపోవడం మరియు ప్రజాస్వామిక ప్రక్రియ లేకపోవడం, బహిరంగ పరిశీలన ద్వారా పరిష్కరించాల్సిన ముఖ్యమైన ప్రశ్నలను లేవనెత్తుతుంది. కాబట్టి, మేము ఈ క్రింది వాటిని కోరతాము:

1. %జు×ూ% నివేదిక యొక్క బహిరంగ బహిర్గతం: %జు×ూ% యొక్క బహిరంగ బహిర్గతం కీలకం

సంభావ్య పర్యావరణ మరియు సామాజిక ప్రభావాలను అంచనా వేయడం, ముఖ్యంగా అటవీ పరంగాక్షీణత, జీవవైవిధ్య నష్టం, భూగర్భజలాల సామర్థ్యం మరియు వృక్షజాలం, జంతుజాలం, నీటి వనరులతో పాటు అడవిపై ఆధారపడి జీవిస్తున్న స్థానిక సమాజాలపై ప్రభావం చూపుతుంది. కాబట్టి సమాచార హక్కు చట్టం, 2005 మరియు %జు×ూ% నోటిఫికేషన్, 2006 యొక్క స్ఫూర్తికి అనుగుణంగా, %ూఖీ% రాడార్ ప్రాజెక్ట్ కోసం పర్యావరణ ప్రభావ అంచనా (%జు×ూ%)ని ఆంగ్లం మరియు తెలుగులో బహిరంగంగా అందుబాటులో ఉంచాలని మేము అభ్యర్థిస్తున్నాము. మినహాయింపు నిబంధన', అందులో.

ఇంకా, ప్రాజెక్ట్ కోసం నరికివేయాల్సిన చెట్ల సంఖ్యకు సంబంధించి బహిరంగంగా అందుబాటులో ఉన్న సమాచారంలో గణనీయమైన అసమానత ఉంది. 8991 చెట్లను మాత్రమే నరికివేస్తామని ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ మరియు మేనేజ్‌మెంట్ టీమ్ అధికారి కెప్టెన్ %+వీ% రావు పేర్కొంటుండగా, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (%ూజజఖీ%) 1,93,562 చెట్లను భారీగా అందించారు. ఈ వైరుధ్య సంఖ్యలు ఒకదానికొకటి వారంలోపు ప్రకటించబడ్డాయి, ప్రదర్శించబడుతున్న డేటా యొక్క పారదర్శకత మరియు ఖచ్చితత్వం గురించి ఆందోళనలు ఉన్నాయి. ఇటువంటి వ్యత్యాసాలు స్పష్టమైన మరియు నమ్మదగిన సమాచారాన్ని బహిరంగపరచవలసిన అవసరాన్ని మాత్రమే నొక్కి చెబుతున్నాయి.

2. పబ్లిక్ హియరింగ్ కోసం ఆవశ్యకత: %జు×ూ% నోటిఫికేషన్, 2006లోని సెక్షన్ 7, %×××% స్టేజ్ (3) 1 (%ట%) ప్రకారం 'జాతీయ భద్రతా సమస్యలను' ఉదహరిస్తూ, పబ్లిక్ హియరింగ్ అవసరాన్ని దాటవేయాలనే నిర్ణయం తీసుకోదు. ప్రజాస్వామ్య విధానాన్ని ప్రతిబింబిస్తాయి. పబ్లిక్ హియరింగ్‌లు పర్యావరణ సమీక్ష ప్రక్రియలో ముఖ్యమైన భాగం, స్థానిక సంఘాలు, పర్యావరణ సమూహాలు మరియు శాస్త్రీయ నిపుణులతో సహా అన్ని వాటాదారులకు వారి ఆందోళనలను వినిపించడానికి మరియు కీలకమైన ఇన్‌పుట్ అందించే అవకాశం ఉందని నిర్ధారిస్తుంది. %బ్రూ% నెం. 44/2020లోని తెలంగాణ హైకోర్టు అనేక మధ్యంతర ఉత్తర్వులను కలిగి ఉందని, దీనిని చాలా తక్కువ ఫ్రీక్వెన్సీ (%ూఖీ%) రాడార్ స్టేషన్‌కు బదులుగా అత్యంత తక్కువ ఫ్రీక్వెన్సీ (%జుూఖీ%) రాడార్ టెక్నాలజీ ప్రాజెక్ట్‌గా సూచిస్తుందని కూడా మేము అర్థం చేసుకున్నాము. , ప్రాజెక్ట్ అధికారులు ప్రతిపాదించారు మరియు %వీశీజుఖీ �ḍ జజ% ద్వారా క్లియర్ చేయబడింది. %జుూఖీ% రాడార్ దాని ప్రమాదకర విద్యుదయస్కాంత వికిరణం కారణంగా పర్యావరణం మరియు ప్రజారోగ్యానికి చాలా తీవ్రమైన ప్రమాదాలను కలిగిస్తుంది కాబట్టి ఇది తీవ్రమైన ఆందోళన కలిగించే విషయం. ఇది సాంకేతికత యొక్క స్వభావాన్ని (%జుూఖీ% లేదా %ూఖీ% అయినా మరియు దాని వలన మరింతగా ఏమి ఉంటుంది) మరియు పర్యావరణ సమస్యలను పరిష్కరించడానికి తక్షణ పబ్లిక్ హియరింగ్‌ని కోరుతుంది. పబ్లిక్ హియరింగ్ లేకపోవడం ప్రాజెక్ట్‌ను పరిశీలించే అవకాశాన్ని వాటాదారులకు నిరాకరించడమే కాకుండా రాడార్ టెక్నాలజీకి సంబంధించిన తప్పుడు సమాచారాన్ని శాశ్వతం చేస్తుంది మరియు

దాని సంభావ్య పర్యావరణ ప్రభావాలు.

3. చెల్లుబాటు అయ్యే ఆమోదాలు %�ḍ% గడువు ప్రక్రియలు లేకపోవడం: దానిని అర్థం చేసుకోవడానికి మాకు ఇవ్వబడింది

నేవీ రాడార్ ప్రాజెక్ట్ (రెడ్ కేటగిరీ కింద) స్థాపించడానికి (%జుజు%) సమ్మతి

5 సంవత్సరాల చెల్లుబాటుతో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (%ఱూజదీ%) జారీ చేసింది

20-1-2017న, 20-1-2022న గడువు ముగిసింది. అందువలన, ప్రారంభోత్సవం చేయడానికి మైదానం ఉండదు లేదా

%జుజు% లేదా దాని పొడిగింపు లేనప్పుడు ప్రాజెక్ట్‌ను ప్రారంభించండి

20-1-2022. చెల్లుబాటు అయ్యే అనుమతులు లేనప్పుడు ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం మరియు ప్రాజెక్ట్ పని

డబ్ల్యుపి (పిఐఎల్)లో తెలంగాణ హైకోర్టు ఆదేశాలను కూడా ధిక్కరించినట్లు అవుతుంది.

నం. 44/2020. అనుమతులలో అన్ని షరతులను విమర్శనాత్మకంగా సమీక్షించాల్సిన అవసరం ఉంది

గతంలో మంజూరు చేయబడింది మరియు మైదానంలో వారి సమ్మతి యొక్క స్థితిబీ యొక్క వెలుగులో కూడాఅటవీ హక్కుల చట్టం, 2006, బయోలాజికల్ డైవర్సిటీ యాక్ట్, 2002 మరియు తెలంగాణ రూల్స్, 2015 మొదలైనవి. అలాగే, రిజర్వ్ ఫారెస్ట్‌లోని ఎండోమెంట్ భూమి అసలు ఉనికిని నిర్ధారించాల్సిన అవసరం ఉంది, అసలు భూమి రికార్డుల ప్రకారం మరియు చట్టాన్ని ఉల్లంఘించి దానిని మళ్లించడం. మరియు గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సమీక్షించవలసి ఉంటుంది.

4. జాతీయ భద్రత వర్సెస్ పర్యావరణ పారదర్శకత: జాతీయ భద్రత ఆవశ్యకమైనదిగా పరిగణించబడుతున్నప్పటికీ, అది పర్యావరణ పారదర్శకతకు హాని కలిగించకూడదు. యునైటెడ్ స్టేట్స్ వంటి దేశాలు, నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ పాలసీ యాక్ట్ (%చీజుూ%) ద్వారా, రాడార్ సిస్టమ్‌లతో చూసినట్లుగా, మిలిటరీ ప్రాజెక్ట్‌లు కూడా పబ్లిక్ ఇన్‌పుట్‌తో పర్యావరణ మదింపులకు లోనయ్యేలా చూస్తాయి. ఎక్స్‌మౌత్‌లోని ఆస్ట్రేలియా యొక్క %ూఖీ% రాడార్ ప్రాజెక్ట్ ఓపెన్ పబ్లిక్ కన్సల్టేషన్‌లతో ఇదే విధానాన్ని అనుసరించింది, పారదర్శకత మరియు భద్రత సహజీవనం చేయగలదని రుజువు చేసింది. భారతదేశం ఈ ఉత్తమ పద్ధతులను అవలంబించగలదు, జాతీయ ప్రయోజనాల విషయంలో రాజీ పడకుండా జవాబుదారీతనాన్ని నిర్ధారిస్తుంది. పర్యావరణ పారదర్శకత, ప్రజలకు జవాబుదారీతనం మరియు ప్రజాస్వామ్యం పట్ల తన నిబద్ధతను సమర్థిస్తూనే, భారతదేశం కూడా జాతీయ భద్రతను కాపాడుకోవడానికి ఒక మార్గాన్ని కనుగొనగలదని ఈ ఉదాహరణ నిరూపిస్తుంది.

5. దామగుండం రిజర్వ్ ఫారెస్ట్ యొక్క పర్యావరణ ప్రాముఖ్యత: దామగుండం రిజర్వ్ ఫారెస్ట్, అనంతగిరి కొండలు మరియు చుట్టుపక్కల అడవులతో పాటు మూసీ నది పరీవాహక ప్రాంతంలో వరద నియంత్రణకు కీలకం. ఈ అడవులు హైదరాబాద్‌ను వరదల నుండి రక్షించే హిమాయత్ సాగర్ మరియు ఉస్మాన్ సాగర్ రిజర్వాయర్‌లను రక్షించడంలో సహాయపడతాయి మరియు భూగర్భజలాల పునరుద్ధరణ మరియు పట్టణ వరదలను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అటవీ నిర్మూలన మరియు నేల క్షీణత అటవీ నీటిని గ్రహించే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది, ప్రవాహాన్ని పెంచుతుంది మరియు భూగర్భజలాల స్థాయిలను తగ్గించేటప్పుడు ఆకస్మిక వరదల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

అంతేకాకుండా, పరీవాహక ప్రాంతంలో నీటి పారుదల నిర్వహణ లేదా వరద నియంత్రణపై ప్రాజెక్ట్ ప్రభావంపై నీటిపారుదల శాఖ ఎటువంటి నివేదికను అందించలేదు. చెట్ల తొలగింపు మరియు తవ్వకాలు కాగ్నా, మూసీ మరియు కృష్ణా నది పరివాహక ప్రాంతాలలో నది వేగం మరియు నీటి





పారుదల నమూనాలను మార్చే అవకాశం ఉంది. ఇది ఈ ప్రాంతంలో వరదల ప్రమాదాలు మరియు జలసంబంధమైన అంతరాయాలను తీవ్రతరం చేస్తుంది, ఇది స్థానిక కమ్యూనిటీలకు నీటి భద్రతను ప్రభావితం చేస్తుంది.

ప్రస్తుత వృక్ష సాంద్రత 20% (2011 ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్‌లో గుర్తించినట్లు) అటవీ ఇప్పటికే క్షీణించిందని సూచిస్తుంది. రాడార్ ప్రాజెక్ట్ నుండి మరింత ఒత్తిడి వరద నియంత్రణ, భూగర్భ జలాల రీఛార్జ్ మరియు జీవవైవిధ్యంపై తీవ్రమైన, కోలుకోలేని పరిణామాలను కలిగిస్తుంది.

6. ప్రత్యామ్నాయ ప్రదేశాలను అన్వేషించడం యొక్క ప్రాముఖ్యత: దామగుండం రిజర్వ్ ఫారెస్ట్ యొక్క ముఖ్యమైన పర్యావరణ సున్నితత్వం కారణంగా, రాడార్ స్టేషన్ కోసం ప్రత్యామ్నాయ ప్రదేశాలను అన్వేషించడానికి ప్రాజెక్ట్ అధికారులను ఆదేశించాలని మేము మంత్రిత్వ శాఖను కోరుతున్నాము. తక్కువ పర్యావరణ ప్రభావం ఉన్న ప్రాంతం, తెలంగాణ పెళుసుగా ఉండే పర్యావరణ వ్యవస్థలను రక్షించే ఆవశ్యకతతో జాతీయ భద్రత అవసరాలను బాగా సమతుల్యం చేస్తుంది. ప్రత్యామ్నాయ ప్రదేశాన్ని గుర్తించగలిగితే, అది కోలుకోలేని పర్యావరణ క్షీణతను నిరోధిస్తుంది

దామగుండం ఇప్పటికే భారత నౌకాదళం యొక్క వ్యూహాత్మక లక్ష్యాలను నెరవేరుస్తూనే ఉంది.

ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ (%×ూఖీ=%) 2021 ప్రకారం, తెలంగాణ ముఖ్యమైనది

పర్యావరణ దుర్బలత్వం, ప్రధానంగా అటవీ నిర్మూలన, భూమి కలయిక వల్ల

క్షీణత, మరియు వాతావరణ-ప్రేరిత ఒత్తిడి. రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం తగ్గుముఖం పట్టింది

కొన్ని ప్రాంతాలు, ఇది జీవవైవిధ్య నష్టం, తగ్గిన నీటి నిలుపుదల, మరియు

నేల కోత. తెలంగాణ భౌగోళిక స్థానం మరియు రుతుపవనాల నమూనాలపై ఆధారపడటంముఖ్యంగా కరువులు మరియు వరదలు వంటి తీవ్రమైన వాతావరణ పరిస్థితులకు ఇది సున్నితంగా ఉంటుంది. ఇంకా, దాని పాక్షిక-శుష్క వాతావరణం మరియు పెద్ద వ్యవసాయ స్థావరం ఈ సవాళ్లను మరింత తీవ్రతరం చేస్తాయి, ఎందుకంటే అటవీ విస్తీర్ణం కోల్పోవడం నీటి భద్రత మరియు పర్యావరణ వ్యవస్థల స్థితిస్థాపకత రెండింటినీ ప్రభావితం చేస్తుంది.

వేగవంతమైన పట్టణీకరణ మరియు పారిశ్రామిక విస్తరణ, ముఖ్యంగా హైదరాబాద్ చుట్టుపక్కల, అటవీ ప్రాంతాలపై మరింత ఒత్తిడిని పెంచుతున్నాయి, దామగుండం రిజర్వ్ ఫారెస్ట్ మరియు అనంతగిరి కొండలు వంటి కీలకమైన పర్యావరణ మండలాలు విచ్ఛిన్నం మరియు క్షీణతకు దారితీస్తున్నాయి. ఈ పోకడలు, సరిపడని అటవీ పునరుత్పత్తి మరియు పరిరక్షణ ప్రయత్నాలతో కలిపి, తెలంగాణను తీవ్రతరం చేసిన పర్యావరణ సంక్షోభాలకు గురి చేస్తుంది, దాని సహజ వనరులు మరియు దీర్ఘకాలిక పర్యావరణ స్థిరత్వానికి ముప్పు కలిగిస్తుంది.

పై విషయాల నేపథ్యంలో, మేము ఈ క్రింది వాటిని గట్టిగా కోరుతున్నాము:

1. %జు×ూ%, పబ్లిక్ హియరింగ్, ప్రత్యామ్నాయ సైట్ల సమగ్రవంతమైన అన్వేషణ మరియు %ూజుదీ% నుండి స్థాపించడానికి చెల్లుబాటు అయ్యే సమ్మతితో సహా చెల్లుబాటు అయ్యే ఆమోదాలు లేనప్పుడు తూర్పు నావికాదళం నేవీ రాడార్ ప్రాజెక్ట్‌తో కొనసాగదని నిర్ధారించుకోండి.

2. అన్ని ప్రభావిత ప్రాంతాలతో సహా ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ మోడ్‌ల ద్వారా రాబోయే 30 రోజులలోపు %ూఖీ% రాడార్ స్టేషన్ ప్రాజెక్ట్ కోసం %జు×ూ% నివేదికను ఇంగ్లీష్ మరియు తెలుగులో ప్రత్యక్షంగా బహిరంగంగా బహిర్గతం చేయడం.

3. స్థానిక కమ్యూనిటీలు మరియు పర్యావరణవేత్తలతో సహా అన్ని వాటాదారులను వారి ఆందోళనలను లేవనెత్తడానికి మరియు సాంకేతికత మరియు ప్రాజెక్ట్ యొక్క సామాజిక-పర్యావరణ ప్రభావాలకు సంబంధించి వివరణలను కోరేందుకు న్యాయమైన బహిరంగ విచారణను నిర్వహించండి.

దామగుండం ఫారెస్ట్ యొక్క పర్యావరణ సున్నితత్వం మరియు ప్రాంతీయ వరద నియంత్రణ మరియు భూగర్భ జలాల రీఛార్జ్‌లో దాని ప్రాముఖ్యత దృష్ట్యా, కీలకమైన పర్యావరణ జోన్‌లలో రాజీపడని రాడార్ స్టేషన్ కోసం ప్రత్యామ్నాయ స్థానాలను అన్వేషించాలని మేము గట్టిగా సిఫార్సు చేస్తున్నాము. ఈ ఫారెస్ట్ రిజర్వ్‌లో రాడార్ స్టేషన్‌ను గుర్తించడం వల్ల వచ్చే దీర్ఘకాలిక పర్యావరణ ప్రమాదాలు తక్షణ వ్యూహాత్మక ప్రయోజనాల కంటే చాలా ఎక్కువగా ఉంటాయి, ప్రత్యేకించి. ప్రత్యామ్నాయంగా, తక్కువ పర్యావరణ హాని కలిగించే సైట్‌లు అందుబాటులో ఉండవచ్చు

గౌరవనీయులైన తెలంగాణ ముఖ్యమంత్రి మరియు గౌరవనీయ మంత్రి, మోఫ్ %ఆడ% సీసీ ప్రాజెక్ట్ దామగుండం ఫారెస్ట్‌లో కొనసాగకుండా తక్షణ చర్య తీసుకుంటారని మరియు అవసరమైన పారదర్శకత మరియు ప్రజల ప్రమేయంతో సామాజిక-పర్యావరణ సమీక్ష ప్రక్రియ నిర్వహించబడుతుందని మేము విశ్వసిస్తున్నాము. ఈ కీలక పర్యావరణ వ్యవస్థను రక్షించాలని వినతి పత్రం ద్వారా తెలియజేశారు...

# మెదక్ జిల్లాసంక్షేమ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన హైమావతి.



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 14: సోమవారం మెదక్ జిల్లా సంక్షేమ అధికారిగా నియమితులైన హైమావతి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కి పుష్పగుచ్చం అందించి మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లా తొర్రూరుసిడిపిఓగా దాదాపు 6 సంవత్సరాలుగా పనిచేసిన హైమావతిని పదోన్నతి కల్పించి మెదక్ జిల్లా సంక్షేమ అధికారిగా ప్రభుత్వం నియమించింది. బాధ్యతలు స్వీకరించిన. జిల్లా సంక్షేమ అధికారి హైమావతి మాట్లాడుతూ పదోన్నతి బాధ్యతను పెంచుతుందని. జిల్లా సంక్షేమ శాఖను అభివృద్ధి పథంలో నడిచే విధంగా ప్రణాళిక బద్దంగా సంబంధిత శాఖల. అధికారులు సమన్వయంతో పనిచేస్తామని ఆమె తెలిపారు. గతంలో జిల్లా సంక్షేమ అధికారిగా పనిచేసిన బ్రహ్మాజీ విధుల నుండి రిలీవై సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ వెళ్లడం జరిగింది. పదోన్నతిపై మెదక్ జిల్లా సంక్షేమ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన హైమావతిని జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఈరోజు మన చేవెళ్ల ఎంపీ శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరియు చేవెళ్ల మాజీ శాసనసభ్యులు శ్రీ కె స్ రత్నం అన్న ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 14

నవాబుపేట మండల బీజేపీ పార్టీ నాయకులు. నవాబుపేట మండలంలోని గ్రామాలలో పలు సమస్యల గురించి వివరించడం జరిగింది. వీటిపై వారు సానుకూలంగా స్పందించడం జరిగింది. అలాగే గుల్లగూడ మరియు ముబారక్ పూర్ గ్రామాలలో రైల్వే అండర్ బ్రిడ్జి ల ను నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, రైతులు పాల్గొనడం జరిగింది...

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి.



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 14: మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ,సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని,పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీఉదయ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

# దసరా పండగ ముగించుకుని వెళుతున్న ప్రయాణికుల అవస్థలు.

- ఇదే అదనుగా ప్రత్యేక బస్సుల పేరిట ఆర్టీసీ దోపిడి.

-అయినా సమయానికి బస్సులు లేక ప్రయాణికుల ఆందోళన.




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 14):
దసరా పండుగ సందర్భంగా వివిధ జిల్లాల్లో ఉన్న ప్రయాణికులు స్వగ్రామాలకు వచ్చి తిరిగి వెళుతున్న సమయంలో బస్సులు వేలకు రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట ఆర్టీసీ డిపోలో ఇట్టి పరిస్థితి చోటుచేసుకుంది. తిరుగు ప్రయాణంలో వెళ్లేందుకు బస్సుల కోసం ప్రయాణికులు పడిగాపులు కాస్తున్నారు. బస్సులు సమయానికి రాకపోవడంతో చిన్న పిల్లలతో మహిళలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే అదనుగా అచ్చంపేట నుండి హైదరాబాదుకు హైదరాబాదుకు 180 రూపాయలు ఉండగా ప్రత్యేక బస్సుల పేరిట 240 వసూలు చేస్తూ ప్రయాణికుల వద్ద తప్పుడు చేస్తున్నారు. అయినా సరే ఎలాగో అలాగా వెళ్దాం అంటే వీళ్లకు బస్సులు రావడం లేదు. హైదరాబాద్ మరియు ఎంజీబీఎస్ బస్ స్టాప్ వరకు గతంలో 210 ఉన్న టికెట్ ధర నేడు 330గా పెంచి ప్రజలపై పెనుబారం మోపారు ఆర్టీసీ అధికారులు. ఇదేమిటని ప్రయాణికులు వాపోతున్నారు.

# టచ్ చేస్తే నరికేయండి... అమ్మాయిలకు కత్తుల పంపిణీ.



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 14:బిఆర్ రాష్ట్రంలోని సీతమర్తికి చెందిన బిజెపి ఎమ్మెల్యే మితిలేష్ కుమార్ విద్యార్థులకు కత్తులు పంపిణీ చేశారు. అమ్మాయిలను తాకిన దుర్మార్గుల చేతులను వెంటనే నరికివేయాలని పిలుపునిచ్చారు. విజయదశమి వేడుకల్లో భాగంగా కత్తులు, తుపాకులు, ఇతర ఆయుధాలకు ఆయుధ పూజ నిర్వహించారు. సోదరీమణులను ఎవరు తాకడానికి కూడా ఎవరూ ధైర్యం చేయకూడదన్నారు. చేస్తే నరికి వేయాలన్నారు. ఇలాంటి నిర్ణయాలకు ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అజయ్ యాదవ్.



తెలంగాణ కెరటం అచ్చంపేట (అక్టోబర్ 14)అచ్చంపేట పట్టణం లో ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బద్దుల అజయ్ యాదవ్ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పూర్తి బాధ్యత తీసుకొని తన యొక్క కుమారుడు డాక్టర్ యశ్వంత్ కి ఫోన్ చేసి అజయ్ కి ఆక్సిడెంట్ జరిగిందని మనం పూర్తి బాధ్యత తీసుకుని ట్రీట్మెంట్ చేయించాలని తెలిపిన వెంటనే తండ్రికి తగ్గ తనయుడు ఉస్మానియా ఆసుపత్రిలో స్పెషల్ బెడ్ ఏర్పాటు చేసి విఐపి ట్రీట్మెంట్ చేయించి దగ్గరుండి ఎక్సేలు తీయించి రాత్రి 12 గంటల వరకు అజయ్ దగ్గర్నే ఉండి సొంత ఇంటి మనిషి లాగా చూసుకున్నారు. కష్టకాలంలో పనిచేసిన అజయ్ యాదవ్ ని కాపాడుకోవాల్సిన బాధ్యత మాపైన ఉందని తెలిపి ఆ కుటుంబానికి భరోసా ఇచ్చి పూర్తి బాధ్యత మీద వేసుకున్నా డాక్టర్ యశ్వంతును అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ తరుపున మరియు అచ్చంపేట తాలూకా యాదవుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనివాస హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే.



తెలంగాణ కెరటం అచ్చంపేట (అక్టోబర్ 14): అచ్చంపేట పట్టణంలో నాగర్ కర్నూల్ రోడ్డులో సోమవారం డాక్టర్ ఆవుల కళ్యాణ్ నూతనంగా అన్ని వసతులతో ఏర్పాటుచేసిన శ్రీనివాస ఆసుపత్రిని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్ కుటుంబ సభ్యులతోపాటు మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, బల్మూరు మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, నాయకులు కాషాన్నయాదవ్, మైసన్న, ఆస్పత్రి మేనేజ్మెంట్ సిబ్బంది నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో దుర్గామాత నిమజ్జనం.



మెట్రో న్యూస్ అచ్చంపేట (అక్టోబర్ 14): అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం గోదల్ మరియు కొండనాగుల గ్రామలలో ఏర్పాటుచేసిన దుర్గామాత గత నవరాత్రులు భక్తులతో పూజలు అందుకుని ఆదివారం రాత్రి భక్తిశ్రద్ధలతో నిమర్జనం చేశారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మునుపు ఎన్నడు లేని విధంగా దసరా పండుగ ఘనంగా జరుపుకున్నట్లు గ్రామస్తులు యువకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ దుర్గామాత ఆశీర్వాదం అచ్చంపేట నియోజకవర్గ ప్రజల పై ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్,అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ జంగయ్య, గ్రామ మాజీ సర్పంచులు శైలేష్, మాణిక్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షులు ఖదీర్, ప్రధాన కార్యదర్శి సంపంగి రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు %డ%తాజా మాజీ సర్పంచ్ ఎల్లికంటి శ్రీనివాస్ సీనియర్ నాయకులు అల్వాల్ రెడ్డి, మద్దెల అర్జున్, పంబ కురుమయ్య, పంబ మల్లేష్, ఆయిల శంకర్ గౌడ్, మారుపాకుల శంకర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తవిటి అశోక్, ఆనంద్ గౌడ్, టైలర్ శ్రీను యాదవ్, సాకలి మల్లయ్య, కిట్టు, కొండల్, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.


# బుగ్గారం మండలం లోని గ్రామాలలో సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను పంపిణి చేసిన మండల కాంగ్రెష్ అధ్యక్షులు వేముల సుభాష్



తెలంగాణ కెరటం అక్టొబర్ 14 దర్మపురి నియ్జెజక వర్గ ప్రథినిది

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం లోని పలు గ్రామాలకు చెందిన సి ఎం రిలీప్ పండ్ చెక్కులు ప్రభుత్వ విప్ దర్మపురి ఎంఎల్ఏ అడ్లూరి లక్ష్మన్ కుమార్ సహకారంతో ప్రభుత్వం ద్వారా మంజూరి కాగా సొమవారం మంజూరి ఐ వచ్చినా సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అన్ని గ్రామాలలో లబ్ధిదారులకు చెక్కులను ఇంటికి వెల్లి అందచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సుబాష్ వెంట కాంగ్రెష్ పార్టి నాయకులు కార్యకర్తలు లబ్దిదారులు పాల్గోన్నారు

# కొమ్మూరిని మర్యాదపూర్వకంగా కలిసిన చెట్కూరి కమలాకర్ యాదవ్.



తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి అక్టోబర్(14).

జనగామ డీసీసీ అధ్యక్షులు నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని మరియు జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మరియు జనగామ మార్కెట్ కమిటీ నూతన అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్ ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన జనగామ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోదరుడు బనుకా శివరాజ్ యాదవ్ కి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇచ్చినా సందర్భంగా యువజన కాంగ్రెస్ తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు,వారి వెంట లింగపూర్ మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, జాలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అనిల్ గౌడ్, సాగర్ గౌడ్, వెంకటేశ్వర్లు, భాను నాగులపల్లి సచిన్ యాదవ్,మరియు దూల్మిట మరియు మద్దూరు మండల యూత్ కాంగ్రెస్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ కెరటం
TELANGANA KERATAM



## వంగపల్లి లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.



తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి అక్టోబర్(14).
మద్దూరు మండలంలోని వంగపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడి జీవన్ రెడ్డి,ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి వచ్చిన వరి ధన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మ్యాక మల్లేశం,సీనియర్ నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి.గ్రామ శాఖ అధ్యక్షులు మరియు యూత్ నాయకులు తాళ్లపల్లి వీరేందర్,ఏపీఎం బాబూరావు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు...

## వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 14 : కోరుట్ల మున్సిపల్ పరిధిలోని ఎకీన్ పూర్ గ్రామంలో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు వైభవంగా జరిగాయి. మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో రంగురంగుల పూలు సేకరించి అందంగా బతుకమ్మను తయారు చేసుకుని పసుపుతో తయారుచేసిన గౌరమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించి సాంప్రదాయ బద్ధమైన దుస్తులతో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ, కోరుట్ల మున్సిపల్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకల ఏర్పాట్లు నిర్వహించారు.

## కాలువలో పడి వ్యక్తి మృతి



తెలంగాణ కెరటం, అక్టోబర్ 14, మందమర్రి మందమర్రి పట్టణం లోని శ్రీపతి నగర్ నివాసి మూర్త కుమారస్వామి మద్యం మత్తులో కాలువలో పడి మృతి చెందాడు.మూర్త కుమారస్వామి వయసు 53 సంవత్సరాలు ఉంటాయని ఇతను మంగల్ రామస్వామి లైన్ ఎదురుగా ఉంటాడని స్థానికులు తెలిపారు.విషయం తెలియగానే సి. ఐ.,ఎస్సై ఘటన స్థలానికి వచ్చి వివరాలు తెలుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# పద్మశ్రీ మొగులయ్యకు అండగా రాచకొండ కమిషనర్



మేడ్చల్ మల్కాజిగిరి, అక్టోబర్ 14 ( తెలంగాణ కెరటం)పద్మశ్రీ కిన్నెర మొగులయ్యకి ప్రభుత్వం ఇచ్చిన భూమిలో గోడలను గుర్తు తెలియని దుండగులు కూల్చివేయడంతో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ ని ఎల్ బి నగర్ లోని క్యాంపు కార్యాలయంలో మొగులయ్య కలిసి సమస్య వివరాలను తెలియజేసారు. భూమి పరిరక్షణకు పూర్తి బాధ్యత తీసుకొంటామని అతనికి సిపి హామీ ఇచ్చారు. ఆనంతరం కమీషనర్ మొగులయ్యని గౌరవ పూర్వకంగా సత్కరించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత దర్శనం మొగులయ్యకి తెలంగాణ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా, హయత్ నగర్ మండలం, భాగ్ హయత్ నగర్ సర్వే నెం.159 లో 600 గజాల భూమిని మంజూరు చేయడం జరిగింది. మొగులయ్య సదరు ఫ్లాట్ కు చుట్టూ ఫ్రీ కాస్ట్ గోడ నిర్మించుకున్నారు. మొగులయ్య తన ప్లాట్ వద్దకు వెళ్లి చూసేసరికి ఉత్తరం వైపు ఉన్న ఫ్రీ కాస్ట్ గోడను గుర్తుతెలియని వ్యక్తులు కూలగొట్టడం జరిగిందని మొగులయ్య హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తక్షణమే స్పందించిన అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ విషయంలో రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపియస్ ని మొగులయ్య ఈరోజు ఎల్ బి నగర్ లోని క్యాంపు కార్యాలయంలో కలిసి మాట్లాడారు. తను ఫ్రీ కాస్ట్ గోడ పునర్ నిర్మించుకొనుటకు తగిన తోడ్పాటు గురించి మొగులయ్య నుండి వివరాలు సిపి స్వయంగా అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆ భూమి పరిరక్షణకు పూర్తి బాధ్యత తీసుకొంటామని ఈ కేసులో తదుపరి విచారణ చేసి గుర్తుతెలియని నేరస్థులను పట్టుకొని చట్టరీత్యా తగిన చర్యలు తీసుకుంటామని కమీషనర్ హామీ ఇవ్వడం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ మనోహర్, హయత్ నగర్ సిఐ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నవంబర్ మొదటి వారంలో జిల్లాలో

### -పత్తి కొనుగోళ్లు ప్రారంభించుటకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14: సోమవారం రోజున కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నవంబర్ మొదటి వారంలో పత్తి కొనుగోళ్లు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. పత్తి క్వింటాలుకు సి.సి. ఐ. కనీస మద్దతు ధర రూ. 7,521/- లుగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ అధికారుల సమాచారం మేరకు జిల్లాలో సుమారు 2.36 లక్షల క్వింటాళ్ల పత్తి సేకరణకు అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే ప్రైవేటు ధర క్వింటాలుకు రూ. 7500/- లకు పైగా ఉన్నట్లు సమాచారం ఉందని అధికారులు తెలిపారు. జిల్లాలో మద్నూర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో 8 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయని, కొనుగోళ్లు చేసి ఆ మిల్లులకు పంపించడం జరుగుతుందని సి.సి. ఐ. అధికారులు తెలిపారని అన్నారు. ముఖ్యంగా కొనుగోళ్ళ గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని మార్కెటింగ్ అధికారులకు సూచించారు. గతంలో లాగా తెలుగు, మరాఠీ భాషల్లో రికార్డింగ్ చేసి ప్రచారం చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అగ్నిమాపక యంత్రాలను అందుబాటులో ఉంచాలని మిల్లర్లకు తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసిన పత్తి కి మూడు రోజుల్లో చెల్లింపులు చేయాలని అన్నారు. అనంతరం పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, సి.సి. ఐ. ఇన్చార్జి ఓబుల్ రెడ్డి, డిఎస్పీ , జిల్లా ఫైర్ అధికారి,తూనికలు కొలతల అధికారి, ఆర్టీవో, వివిధ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా నర్సాపూర్ లో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది.

తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 14:మెదక్ జిల్లా నర్సాపూర్ లో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి ఇంచార్జ్ మురళీధర్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్న రమేష్ గౌడ్ ,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్ద రమేష్ గౌడ్, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి కౌన్సిలర్ గోద రాజేందర్, అసెంబ్లీ కన్వీనర్ రమణారావు ముదిరాజ్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్,నర్సాపూర్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి పండుగ సంప్రదాయ పద్ధతిలో నిర్వహించుకున్నందున జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుభాకాంక్షలు తెలిపారు.




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14: సోమవారం రోజున కలెక్టరేట్ లో ఆలయ్ బలాయ్ కార్యక్రమాన్ని ఉద్యోగ సంఘాల నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్, అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు. రానున్న కాలంలో ఇదే పద్ధతిలో మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. దసరా పండుగ నేపథ్యంలో జమ్మి ఆకులను కలెక్టర్, అదనపు కలెక్టర్ లకు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రవ ంలో సి. పి. ఒ. రాజారాం, దయానంద్, టీఎన్జీవో అధ్యక్షులు ఎన్.వెంకట్ రెడ్డి, కార్యదర్శి సాయిలు, టీ.జి. ఒ. అధ్యక్షులు దేవేందర్, కార్యదర్శి సాయి రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు సమకూర్చాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14:సోమవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో పౌరసరఫరాలు, వ్యవసాయం, పాక్స్, తదితర శాఖల అధికారులతో వరి కొనుగోళ్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెండు,మూడు రోజుల్లో వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పూర్తయిందని, కొనుగోళ్లు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 419 వరి కొనుగోళ్ళ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందులో 392 వ్యవసాయ పరపతి సంఘం (పాక్స్), 27 ఐ.కే.పి. కేంద్రాల ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కేంద్రాల్లో అవసరమైన తేమ కొలిచే యంత్రం, టార్పాలిన్, గాని సంచులు, ఫ్లెక్సీ, త్రాగునీరు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. సి.ఎం.ఆర్. సేకరణ పూర్తి చేయాలని, మిలర్లతో ఎప్పటికప్పుడు మాట్లాడాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, జిల్లా సహకార అధికారి, డిప్యూటీ తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# మా భూమిని కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

తెలంగాణ కెరటం, అక్టోబర్ 14, మందమర్రి
మా భూమిని కబ్జా చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఊరు మందమర్రి కు చెందిన సేదం నరసయ్య సేద మల్లేష్ సేలం లక్ష్మిలు తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఊరు మందమరిలోని సర్వే నెంబర్ 346లో 4 ఎకరాల పొలం భూమి మాకు తాతల నుంచి వచ్చిందని పేర్కొన్నారు వారసత్వంగా వచ్చిన మా భూమిని ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చిన వ్యక్తి బామన సుబ్బారావు ఎకరం ఏడుకొండలు కబ్జా చేశాడని తెలిపారు. భూమి విషయమై పలుమార్లు భూమి వద్దకు వెళితే బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. పలుమార్లు ఈ విషయమై రెవెన్యూ పోలీస్ అధికారులకు చెప్పినప్పటికీ మాకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు కబ్జా ఆయన భూమి విలువ సుమారు పది లక్షల పైనే ఉంటుందని వారు పేర్కొన్నారు భూమి పట్ట పూర్తిగా బాధితులైన నరసయ్య మల్లేష్ రాజ్ కుమార్ పైనే ఉన్నాయి. 2013 నుండి కబ్జా ఆయన ల్యాండ్ కోసం ప్రయత్నిస్తున్నప్పటికీ కబ్జాదారుడు మమల్ని బెదిరిస్తున్నాడని వారు ఆరోపిస్తున్నారు. ముగ్గురి దగ్గర పట్టా బుక్ లో ఉన్నప్పటికీ ఎలాంటి ఆధారాలు లేని సుబ్బారావు కోర్టులో కేసు వేసి మమ్మల్ని భరిస్తున్నాడని అధికారులు నాయకులు పోలీసులు స్పందించి మాకు న్యాయం చేయాలని తిరిగి మా భూమి మాకు ఇప్పించాలని వారు కోరుతున్నారు . ఎస్టి నాయక పూర్తైన మా భూమిని ఓసి కి చెందిన సుబ్బారావు నుంచి విడిపించి మా భూమి మాకు



ఇప్పించాలని రెవెన్యూ పోలీస్ ప్రజాప్రతినిధులను వారు కోరారు.ఈ కార్యక్రమంలో దాసరి ప్రకాష్ లక్ష్మీనరసింహ లక్ష్మణ్ ప్రసాద్ వంశీ రమాదేవి మల్లక్క భాగ్య,.సేదం నరసయ్య,సేదం మల్లేష్,ఏదుల మల్లు,సేదం లక్ష్మి,సేదం భాగ్య,సేదం విష్ణు,

# ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే ఉప్పల మహేష్ రెడ్డి




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి14 పరిగి మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన రాజేందర్ ని మరియు రాజేష్ ని సన్మానించిన పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి రాజేందర్ ఏక కాలంలో మూడు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించడం జరిగింది కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి పిఏసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్ సురేందర్ రెడ్డి కృష్ణ నారాయణపూర్ గ్రామానికి చెందిన రామచంద్రయ్య హిదాయత్ రాజు రెడ్డి రాజుగారు ఆసిఫ్ సత్యనారాయణ పాల్గొన్నారు...

## మానవత్వం చాటుకున్న పదవ తరగతి స్నేహితులు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి14 వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం ఇప్పాయిపల్లి, గ్రామానికి చెందిన ఎర్రం యాదగిరి, 32 సంవత్సరాల వయసు, అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకున్న 2007బి2008 పదవ తరగతి తన చిన్ననాటి మిత్రులు బ్రతికి ఉన్నప్పుడే కాదు ఆ కుటుంబానికి దూరమైనప్పుడు కూడా తోడుగా ఉండాలని మంచి మనసుతో ఆలోచించి వారి కుటుంబానికి,16000/బి వేల రూపాయలు ఆర్థిక సహాయంతో...పాటు మనోధైర్యాన్ని కల్పించారు, ఎల్లప్పుడూ ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, కులకచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి మిత్రులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు మానవత దృక్పథంతో ముందుకు సాగాలని తెలిపారు,..

## బీజేపీ కుటుంబ సభ్యులకు అందరికీ నమస్తే, రఘునందన్ రావుకు స్వాగతం పలకాలని



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 14 మంగళ వారము సాయంత్రం 3-00 గంటలకు బిజెపి మెంబర్షిప్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా శ్రీ రఘునందన్ రావు పార్లమెంట్ సభ్యులు మెదక్, మరియు కోకట్ మాధవ రెడ్డి జిల్లా అధ్యక్షులు మన పరిగి టౌన్ కి ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారు.స్థలము: శాంతి నగర్ కాలనీ , పోస్ట్ ఆఫీస్ రోడ్డు, పరిగి.కావున పరిగి పట్టణంలోని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు,వివిధ మోర్చా నాయకులు, బూతు అధ్యక్షులు,బూతు ఇన్చార్జులు, మహిళా మోర్చా నాయకులు, శక్తి కేంద్రం ఇంచార్జీలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



తెలంగాణ కెరటం, బెజ్జంకి ప్రతినిధి అక్టోబర్ 14 : ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యము అమ్ముకోవాలని, దళారులకు అమ్మి మోసపోవద్దని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రైతులకు సూచించారు. మండలం లోని తోటపల్లి గ్రామంలో గల వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డ్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రోజున ప్యాక్స్ చైర్మన్ తన్నీరు శరత్ రావుతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. బెజ్జంకి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో కూడా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ 2320 రూపాయలు, కామన్ గ్రేడ్ ధర 2300 రూపాయలు ఉన్నందున రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మహిళా శక్తిలో భాగంగా పెరుకబండ గ్రామంలో చిలుముల లక్ష్మి కి మంజూరైనా మినీ రైస్ మిల్ ను ప్రారంభించారు. మహిళా శక్తి యూనిట్ల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ శ్రీ పులి కృష్ణ, మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ కె ప్రవీణ్, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, తోటపల్లి తాజా మాజీ సర్పంచ్ బోయినపల్లి నర్సింగ రావు, లింగాల శ్రీనివాస్, జెల్ల ప్రభాకర్, భైర సంతోష్, మానాల రవి, బోయిని ప్రశాంత్, దయ్యాల ఐలేష్, దయ్యాల ఐలయ్య, బోయినపల్లి రాంచందర్ రావు, రైతులు ముత్త బీరయ్య, నల్లగొండ నర్సయ్య,మల్లయ్య శ్రీనివాస్,ఎల్లయ్య, రాజయ్య, ఐలయ్య, శ్రీను, శంకర్, ప్యాక్స్ డైరెక్టర్లు, ఏఎంసీ డైరెక్టర్లు, రైతులు, హమాలీలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను సాధించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

- కృతజ్ఞతలు తెలిపిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి



తెలంగాణ కెరటం, బెజ్జంకి ప్రతినిధి అక్టోబర్ 14 : మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ అనుబంధ గ్రామం యాదవులపల్లి శివారులో అంతర్జాతీయ ప్రమాణాలతో పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించడానికి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంను స్వాగతిస్తూ, హర్షం వ్యక్తం చేస్తున్నామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శంకుస్థాపన చేసి, భూమి పూజ చేయడం మానకొండూర్ నియోజకవర్గ ప్రజలకు, బెజ్జంకి మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరిగే ఒక పెద్ద బృహత్ ప్రణాళిక అని, దీనికి అంకురార్పణ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. ఒక మంచి ఆలోచనతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ తీసుకువచ్చారని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా రంగంలో కొత్త ఆలోచనతో ముందుకు సాగుతుందని, అన్ని సామాజిక వర్గాలు ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు నాణ్యమైన విద్యను అందించాలని అలాగే సామాజిక, ఆర్థిక, అసమానతలు విద్యతోనే తొలగిపోతాయని, ఇలాంటి స్కూల్ ను తీసుకువచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనా రాయణ కు ధన్యవాదములు తెలుపుతూ, నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారన్నారు.

## మద్యానికి బానిసై ఇంటి నుండి వెళ్ళిపోయాడు.



తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి అక్టోబర్(14)దూల్మిట్ట మండలంలోని బేక్కల్ గ్రామ వాసి అయిన బైరగోని యాదగిరి గత కొద్ది కాలంగా మద్యానికి బానిసై రోజు ఇంట్లో గొడవ పెడుతుం డగా ఆదివారం రోజున ఎందుకు ప్రతి రోజు అలా తాగి వస్తున్నావు అని తన భార్య లక్ష్మి అడగగా భార్యతో గొడవ పెట్టుకొని ఇంటి నుండి ఇంటి నుండి వెళ్లిపోయినాడు. అతని భార్య లక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రత్యేక బస్సుల పేరిట ఆర్టీసీ చార్జీలు పెంపు. ప్రయాణికుల ఆందోళన.




తెలంగాణ కెరటం అచ్చంపేట అక్టోబర్ 14:దసరా పండుగ సందర్భంగా అచ్చంపేట ఆర్టీసీ బస్సు చార్జీలు ప్రత్యేక బస్సుల పోరాట అధికంగా పెంచడంపై ప్రయాణికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గతంలో అచ్చంపేట నుండి హైదరాబాదుకు 220 రూపాయలు చార్జి ఉండగా ఒకేసారి అమాంతం ప్రత్యేక బస్సుల పేరిట 320 రూపాయలు ఆర్టీసీ అధికారులు వసూలు చేయడం ద్వారా ప్రజలపై తీవ్ర భారం పడి ఆందోళన చెందుతున్నారు. ప్రజా ప్రభుత్వం దసరా కానుక గా110 రూపాయలు పెంచి ప్రజలపై అదనపు భారం మోపింది అవుతుంది. అలాగు గమ్యస్థానం చేరుకు ందాం అంటే వేలకు బస్సులు నడపకపోవడంతో ప్రయాణికులు నాన ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణికుల అవస్థలను ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ అధికారులు సమయానికి బస్సులు నడపాలని స్థానికులు కోరుతున్నారు.


## ఘనంగా దుర్గామాత నిమజ్జన వేడుకలు..

వేలం పాటలో పోటీ పడ్డ గ్రామస్తులు...




తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి అక్టోబర్ 14 కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం, శరన్నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న దుర్గామాత నిమజ్జన వేడుకలను చిగురుమామిడి గాంధీ నగర్ లో ఘనంగా నిర్వహించారు.నిమజ్జనానికి ముందు నిర్వహించిన వేలం పాటలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారి కి భక్తులు సమర్పించిన చీరలు, కలుశం,లడ్డు ను పోటీ పడి వేలం పడుతూ కైవసం చేసుకున్నారు. లక్కీ డ్రా లో గెలుపొందినవారికి దుర్గామాత ఉత్సవ కమిటీ వారు బహుమతులు అందజేశారు.అనంతరం నిర్వహించిన దుర్గామాత నిమజ్జన వేడుకలలో మహిళలు కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. యువకులు చేసిన సాంప్రదాయ నృత్యాలు ఆకట్టుతున్నాయి.మొదటి బహుమతి ఎల్ ఈ డీ టీవీ మోక్షిత్ లక్కీ డ్రా లో గెలుపొందినాడు . బహుమతులు స్పాన్సర్ చేసిన శ్రీధర్ రెడ్డితో పలువురిని శాలువాతో ఘనంగా సన్మానించిన దుర్గామాత ఉత్సవ కమిటీ నాయకులు.ఈ కార్యక్రమంలో చిగురుమామిడి గాంధీ నగర్ దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు. కాశ బోయిన రాజయ్య, ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, అంజనేయులు, ప్రధాన కార్యదర్శి పెనుకుల తిరుపతి, దుబాయ్ రాజయ్య, సమ్మయ్య, 65 మంది ఉత్సవ కమిటీ సభ్యులతో అందరి సహాయ సహకారాలతో ప్రతి సంవత్సరం దుర్గామాత విజయోత్సరాలను దిగ్విజయంగా పనిచేసిన వారికి కృతజ్ఞత తెలిపిన గాంధీనగర్ దుర్గ మాత ఉత్సవ కమిటీ,యువకులు మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తులకు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు.



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 14:తెలం గాణ ప్రభుత్వ ఆదేశా నుసారం పెండింగ్ ధరణి అర్జీలను స్పెషల్ డ్రైవ్ పద్ధతిలో పరిష్కరిం చడానికి జిల్లాలోని సమస్త రెవెన్యూ యంత్రాంగం నిమగ్నమై యున్నదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.సోమవారం ధరణి పెండెన్సీ నివేదికలపై సంబంధిత జిల్లాలోని ఆర్డీవోలు తాసిల్దారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ పలు ఆదేశాలు జారీ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పెండెన్సీ పై సంబంధిత ఆర్డీవోలు తాసిల్దారులు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని ఇంకా మిగిలిన దరఖాస్తులను కూడా అతి త్వరలో పరిష్కరించడానికి జిల్లా రెవెన్యూ యంత్రాంగం కృషి చేయాలన్నారు ప్రతి సోమవారం నాడు అన్ని తహశీల్దారు కార్యాలయాలలో , రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాలలో కూడా ప్రజావాణి పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న సందర్భంలో ప్రజలందరూ , ధరణి సమస్యలు ఉంటె సంబందిత తహశీల్దారు లేదా రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాలలో సోమవారం రోజున ప్రజావాణిలో సంబందిత కార్యాలయాలలో సంప్రదించుకునేలా ప్రజలకు అవకాశం కల్పించాలన్నారుఈ టెలికాన్ఫరెన్స్లో జిల్లాలోని ఆర్డీవోలు తాసిల్దారులు పాల్గొన్నారు.

# భీమా చెక్కును అందజేసిన పురుషుల పొదుపు సంఘంనాయకులు

తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి అక్టోబర్ 14కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ,రేకొండ గ్రామంలో జున్నూరీ శ్రీనివాస్ గౌడ్ అనే అతను అనారోగ్య కారణము వల్ల మృతి చెందగా ఆయన భార్యకు జున్నూరి దేవేంద్రకు బీమా చెక్కును అందజేసిన, పురుషుల పొద్దుపు సంఘం నాయకులు వారు మాట్లాడుతూ పురుషుల పొదుపు సంఘం మీకు ఎప్పుడు అండగా ఉంటుందని, పొదుపు సంఘంలో సభ్యులుగా చేరాలని విజ్ఞప్తి చేశారు, మీ అక్కర నిమిత్తం అప్పు తీసుకొని అవసరాలు తీర్చుకోవచ్చని వారు తెలిపారు. నామినీ జున్నూరి దేవేంద్రకు, 42,0,95 రూపాయల నగదును నామినీకి అందించామని పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులు చెంచల దిలీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు రవీందర్ గౌడ్, పొదుపు సంఘం అధ్యక్షుడు చెంచల దిలీప్, సమితి ఘనకుడు అనకొండ వీరన్న గౌడ్, మాజీ ఘనకుడు నాగుల మొండయ్య, సంఘ ఉపాధ్యక్షులు రాజేందర్, పాలకవర్గ సభ్యులు చెంచల సురేష్, చెంచల భీమయ్య వెంకటేష్, ఆరిగెల రమేష్, తిరుపతి, కట్కోజుల రవీంద్ర



చారి, పిక్కాల అంజయ్య, పీరాల తిరుపతి, సభ్యు డు పాకాల రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.






## పదేళ్ల అనుభవం.. ఆ ప్రశ్నతో చిరాకేసింది'

సాఫ్ట్‌వేర్ కంపెనీ ఇంటర్వ్యూకు వెళ్లిన పదేళ్ల అనుభవం కలిగిన బెంగళూరు మహిళా అభ్యర్థినికి చేదు అనుభవం ఎదురైంది. తన అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని ఇంటర్వ్యూలో ప్రశ్నలు వస్తాయని భావించిన తనను బేసిక్, థియరీ ప్రశ్నలు అడగడంతో అసహనానికి గురయ్యారు.దానికి సంబంధిం చిన వివరాలు ఆమె తన 'రెడిట్' ఖాతాలో షేర్ చేసుకున్నారు. ఆ పోస్ట్‌పై నెటిజన్లు విభిన్నంగా స్పందిస్తున్నారు.నేను గత పదేళు ్లగా సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేస్తున్నాను. కంపెనీ మారాలని నిర్ణయిం చుకుని ఓ సంస్థ ఇంటర్వ్యూకు వెళ్లాను. ఆంగ్యులర్, జావాస్క్రిప్ట్, టైప్‌స్క్రిప్ట్, హెచ్‌టీఎంఎల్, సీఎస్ఎస్ మొదలైన ఫ్రంటెండ్ టెక్నా లజీల్లో నాకు అనుభవం ఉంది. సాధార ణంగా ఈ అనుభవ స్థాయిలో ఇంటర్వ్యూ చేసేవారు లాజికల్ థింకింగ్, పని అనుభ్‌వానికి సంబంధించి అడ్వాన్స్ కాన్సెప్ట్‌లు, రియ ల్‌లైఫ్ ఎక్స్‌పీరియన్స్, కోడింగ్ నైపుణ్యాలకు చెందిన ప్రశ్నలు ఎక్కువగా అడుగుతారు. కానీ నేను ఇంటర్వ్యూకు వెళ్లిన కంపెనీ విచిత్రంగా థియరిటికల్ ప్రశ్నలపై దృష్టిపెట్టింది. సీఎస్ఎస్ ద్వారా భారత జాతీయ జెండాను డ్రా చేయమని అడిగారు. వెంటనే ఇండియన్ ఫ్లాగ్ డ్రా చేశాను. అందులో అశోక చక్రాన్ని గీయమని అడిగారు. నేను దాన్ని కూడా డ్రా చేశాను. ఆపై అశోక చక్రం లోపల స్పైక్‌లు(ఆకులు) గీయమన్నారు. నేను వాటిని డ్రా చేయలేకపోయాను. వెంటనే ఇంటర్వ్యూ చేసే వ్యక్తితో ఎందుకు ఇలాంటి ప్రశ్నలు వేస్తున్నారని అడిగాను. దీనికి ఆమె నా స్కిల్స్ పరీక్షించాలనుకుంటున్నట్లు సమాధానమిచ్చారు' అని తెలిపారు.

మూడు ఈఎంఐలతో రూ.13 లక్షలు ఆదా!

'ఫ్రంటెండ్ డెవలపర్‌గా పని చేయాలనుకునే వారికి ఇలాంటి ప్రశ్నలు అనవసరం. వాస్తవానికి కాలేజీ చదువుతున్నపుడు ప్రాక్టికల్ పరీక్షల సమయంలో మాకు ఇలాంటి ప్రశ్నలు వచ్చేవి. నాకు చాలా చిరాకేస్తుంది. నేను ఇంటర్వ్యూ నుంచి వెళ్లిపోతున్నాను' అని ఆమె పోస్ట్‌లో తెలిపింది. ఈ పోస్ట్‌పై నెటిజన్లు విభిన్నంగా స్పందించారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్త స్కీమ్..




బ్యాంక్ ఆఫ్ బరోడా ఎంపిక చేసిన డిపాజిట్లపై ఎఫ్‌డీ వడ్డీ రేట్లను ఇటీవల అప్‌డేట్ చేసింది. దీంతోపాటు బీఓబీ ఉత్సవ్ డిపాజిట్స్ స్కీమ్ అనే కొత్త డిపాజిట్ ఎంపికను ప్రవేశపెట్టింది.

ఇది డిపాజిట్‌దారులకు అధిక వడ్డీ రేట్లను అందిస్తుంది. ఈ కొత్త రేట్లు అక్టోబర్ 14 నుండి అమలులోకి వచ్చాయి.

కొత్త స్కీమ్ వడ్డీ రేట్లు

బీఓబీ ఉత్సవ్ డిపాజిట్స్ స్కీమ్ సాధారణ పౌరులకు 7.30 శాతం వడ్డీని అందిస్తుంది. అదే సీనియర్ సిటిజన్‌లు 7.80 శాతం వడ్డీ అందుకోవచ్చు. ఇక సూపర్ సీనియర్ సిటిజన్‌లకు అయితే గరిష్టంగా 7.90 శాతం వడ్డీ లభిస్తుంది.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇకపై భారీగా రిటైర్మెంట్ సొమ్ము

బ్యాంక్ ఆఫ్ బరోడా ఎఫ్‌డీ వడ్డీ రేట్ల మార్పు తర్వాత రూ. 3 కోట్ల లోపు 7 రోజుల నుండి 10 సంవత్సరాల వరకు వ్యవధి గల డిపాజిట్లపై సాధారణ పౌరులకు 4.25% నుండి 7.30%

## ఇండియా-న్యూజిలాండ్ వన్డే సిరీస్ షెడ్యూల్ విడుదల



మహిళల క్రికెట్‌లో భాగంగా భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగే వన్డే సిరీస్ షెడ్యూల్ వివరాలను బీసీసీఐ ఇవాళ (అక్టోబర్ 14) ప్రకటించింది. మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్ అక్టోబర్ 24, 27, 29 తేదీల్లో నరేంద్ర మోదీ స్టేడియం (అహ్మదాబాద్) వేదికగా జరుగనుంది.మ్యాచ్‌లన్నీ మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభమవుతాయి. ఐసీసీ వుమెన్స్ ఛాంపియన్షిప్‌లో భాగంగా ఈ సిరీస్ జరుగనుంది. వన్డే ప్రపంచకప్‌కు ముందు భారత్‌కు ఈ సిరీస్ చాలా కీలకం కానుంది. మరి కొద్ది నెలల్లో న్యూజిలాండ్ వన్డే వరల్డ్‌కప్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది.ఇదిలా ఉంటే, భారత మహిళా క్రికెట్ జట్టు ప్రస్తుతం టీ20 వరల్డ్‌కప్‌లో కీలక దశ గుండా సాగుతోంది. మెగా టోర్నీలో భారత్ సెమీస్‌కు చేరాలంటే ఇవాళ జరుగబోయే మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై పాకిస్తాన్ గెలవాల్సి ఉంది. ఇది అంత ఆషామాషీ విషయం కానప్పటికీ అసాధ్యమైతే కాదు. ఈ మ్యాచ్‌లో సానుకూల ఫలితంపై భారత్ గంపెడాశలు పెట్టుకుంది. ఒకవేళ ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ పాక్‌పై విజయం సాధిస్తే భారత్ ప్రపంచకప్ నుంచి నిష్క్రమిస్తుంది. నిన్న జరిగిన కీలక సమరంలో భారత్ ఆస్ట్రేలియా చేతిలో 9 పరుగుల స్వల్ప తేడాతో ఓడిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో గనక భారత్ గెలిచి ఉంటే న్యూజిలాండ్-పాక్ మ్యాచ్‌తో సంబంధం లేకుండా సెమీస్‌కు చేరి ఉండేది.

## టీమిండియా ప్లేయర్లు గాయాల బారిన పడినా..: కివీస్ కోచ్




టీమిండియా బెంచ్ పటిష్టంగా ఉందని.. ..

గాయాల వల్ల భారత జట్టుకు ఎలాంటి ఇబ్బందీ ఉండదని న్యూజిలాండ్ హెడ్‌కోచ్ గ్యారీ స్టెడ్ అన్నాడు. కీలక ఆటగాళ్లు లేకపోయినా ప్రత్యర్థి జట్టుకు గట్టి సవాలు విసరగల సత్తా రోహిత్ సేనకు ఉందని ప్రశంసించాడు.ముఖ్యంగా టెస్టుల్లో భారత్‌కు ఎన్నో అత్యుత్తమ ఆప్షన్లు ఉండటం సానుకూల అంశమని పేర్కొన్నాడు.

టీమిండియాకు పెద్దగా ఇబ్బంది ఉండదు

ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2023-25లో భాగంగా టీమిండియా న్యూజిలాండ్‌తో మూడు మ్యాచ్‌లు ఆడనుంది. ఇరుజట్ల మధ్య అక్టోబరు 16(బుధవారం) నుంచి ఈ సిరీస్ మొదలుకానుంది. ఈ నేపథ్యంలో కివీస్ ప్రధాన కోచ్ గ్యారీ స్టెడ్ మీడియాతో ముచ్చటించాడు. ఈ సందర్భంగా.. "గాయాల వల్ల ఆటగాళ్లు దూరమైతే.. మిగతా జట్ల లాగా టీమిండియాకు పెద్దగా ఇబ్బంది ఉండదు.ఒక్క ఆటగాడు దూరమైతే అతడి స్థానంలో అంతే నైపుణ్యం గల మరొక ఆటగాడు వస్తాడు. టీమిండియా తగినన్ని ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా టెస్టు క్రికెట్‌లో నైపుణ్యం, అనుభవం గల ఆటగాళ్లు ఎంతో మంది ఉన్నారు. టీమిండియా బ్రాండ్ క్రికెట్ వల్ల పర్యాటక జట్లకే ఎల్లప్పుడూ ఇబ్బంది.మాకు కఠిన సవాలుమాకు ఇక్కడ కఠిన సవాలు ఎదురుకాబోతోంది. అయితే, అత్యుత్తమ ఆట తీరుతో దానిని మేము అధిగమిస్తాం. ఉత్తమ తుదిజట్టుతో బరిలోకి దిగి అనుకున్న ఫలితాలు రాబడతాము. వైఫల్యాలు దాటుకుని.. గొప్పగా ముందుకు సాగేందుకు సిద్ధంగా ఉన్నాము" అని గ్యారీ స్టెడ్ పేర్కొన్నాడు.కాగా టీమిండియా ఇటీవల బంగ్లాదేశ్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేసి జోరు మీద ఉండగా.. న్యూజిలాండ్ మాత్రం శ్రీలంక చేతిలో 2-0తో వైట్‌వాష్‌కు గురైంది. ఇదిలా ఉంటే.. భారత సీనియర్ పేసర్ మహ్మద్ షమీ ఇంకా అందుబాటులోకి రాలేదు. వన్డే వరల్డ్‌కప్-2023 తర్వాత గాయం కారణంగా జట్టుకు దూరమైన షమీ కివీస్ సిరీస్‌కూ దూరంగానే ఉండనున్నాడు.

## కోహ్లి వైఫల్యాలు.. స్పందించిన గంభీర్! ఇకపై..



విరాట్ కోహ్లి ప్రపంచస్థాయి క్రికెటర్.. అతడి పరుగుల దాహం ఎప్పటికీ తీరదు" అని టీమిండియా హెడ్‌కోచ్ గౌతం గంభీర్ అన్నాడు. నిలకడలేమి ఫామ్‌తో సతమతమవుతున్న ఈ రన్‌మెషీన్‌కు పూర్తి మద్దతుగా నిలిచాడు. న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో టెస్టుల్లో పాత కోహ్లిని చూడబోతున్నామంటూ విశ్వాసం వ్యక్తం చేశాడు.కాగా టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి గత కొంతకాలంగా టెస్టుల్లో స్థాయికి తగ్గట్లు రాణించలేకపోతున్నాడు. చివరగా 2023లో దక్షిణాఫ్రికాతో సెంచూరియన్ టెస్టులో ఈ కుడిచేతి వాటం అర్ధ శతకం(76) సాధించాడు. తాను ఆడిన గత ఎనిమిది ఇన్నింగ్స్‌లో కోహ్లికి ఇదే అత్యధిక స్కోరు.కోహ్లి ఆట తీరుపై విమర్శలు

ఇటీవల స్వదేశంలో బంగ్లాదేశ్‌తో టెస్టుల్లోనూ కోహ్లి ఆకట్టుకోలేకపోయాడు. తొలి మ్యాచ్‌లో కేవలం 23 పరుగులే చేసిన అతడు.. రెండో టెస్టు(47, 29లి)లో ఫర్వాలేదనిపించాడు. అయితే, టాప్ బ్యాటర్‌గా తన పాత్రకు తగ్గ న్యాయం చేయలేకపోయాడు. దీంతో కోహ్లి ఆట తీరుపై విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో గౌతం గంభీర్ స్పందిస్తూ.. "కోహ్లి వరల్డ్‌క్లాస్ క్రికెటర్. విరాట్ గురించి నేనెప్పుడూ ఇదే మాట చెబుతూ ఉంటాను. సుదీర్ఘకాలంగా అద్భుత ప్రదర్శనలతో ఆకట్టుకున్న బ్యాటర్ అతడు. అరంగేట్రం చేసినపుడు అతడి పరుగుల దాహం ఎలా ఉందో.. ఇప్పుడూ అలాగే ఉంది.

కోహ్లి లాంటి ఆటగాళ్లను...

అందుకే అతడు ప్రపంచస్థాయి క్రికెటర్‌గా ప్రసిద్ధి చెందాడు. న్యూజిలాండ్‌తో సిరీస్‌తో పాటు ఆస్ట్రేలియాలోనూ పరుగులు రాబట్టేందుకు కోహ్లి ఎదురుచూస్తున్నాడు. కోహ్లి లాంటి ఆటగాళ్లను ఒక్క మ్యాచ్ లేదంటే ఒక్క సిరీస్‌లో వైఫల్యం కారణంగా జడ్జ్ చేయవద్దు.

ఎవరి కెరీర్‌లోనైనా ఎత్తుపల్లాలు సహజం. అయినా.. ప్రతిసారీ వారిని వేలెత్తిచూపడం మంచిది కాదు. ఆటలో వైఫల్యాలు ఉంటాయి. అయితే, వాటిని అధిగమించి ముందుకు వెళ్తే అనుకున్న ఫలితాలు రాబట్టగలం. ప్రతి ఒక్కరు ప్రతిరోజు అత్యుత్తమంగా రాణించలేరు.

ఎవరినీ తప్పించాలనే ఉద్దేశం ఉండదు

ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఆటగాళ్లకు మద్దతుగా ఉంటూ.. తగిన సూచనలు ఇవ్వడం నా విధి. జట్టుకు ఉపయోగపడే బెస్ట్ ప్లేయింగ్ ఎలెవన్‌ను మాత్రమే మేము ఎంచుకుంటాం. అంతేగానీ.. ఎవరినీ తప్పించాలనే ఉద్దేశం మాకు ఉండదు. వరుసగా ఎనిమిది టెస్టులు ఆడబోతున్నాం. మా వాళ్లంతా పరుగుల ఆకలి మీద ఉన్నారు. ప్రతి మ్యాచ్‌లోనూ రాణించాలని పట్టుదలగా ఉన్నారు" అని పేర్కొన్నాడు. న్యూజిలాండ్‌తో బుధవారం నుంచి టీమిండియా టెస్టు సిరీస్ ఆరంభం కానున్న నేపథ్యంలో గంభీర్ సోమవారం ఈ మేరకు విలేకరులతో మాట్లాడాడు.

# స్టార్ హీరో మూవీల సందడి




## దసరాతో టీజర్లు, పోస్టర్ల విడుదల

దసరా సందర్భంగా పలు సినిమాల టీజర్‌లు విడుదలయ్యాయి. ఇందులో విశ్వంభర ముందుంటుంది. విర్రవీగుతున్న అరాచకానికి ముగింపు పలికే మహాయుద్ధం ఏ రూపంలో వచ్చిందో తెలియాలంటే 'విశ్వంభర' చూడాల్సిందే. చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రమిది. త్రిష, ఆషికా రంగనాథ్ కథానాయికలు. కునాల్ కపూర్ ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. వశిష్ఠ దర్శకుడు. యు.వి.క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్ ఉప్పలపాటి నిర్మాతలు. విక్రమ్ రెడ్డి సమర్పకులు. ఈ సినిమా టీజర్‌ని దసరా సందర్భంగా విడుదల చేశారు. 'విశ్వాన్ని అలుముకున్న ఈ చీకటి విస్తరిస్తున్నంత మాత్రాన వెలుగు రాదని కాదు. ప్రశ్నలు పుట్టించిన కాలమే సమాధానాన్ని కూడా సృష్టిస్తుంది' అంటూ మొదలయ్యే టీజర్‌లో విజువల్ ఎఫెక్ట్స్‌కి పెద్దపీట వేశారు. సోషియో ఫాంటసీ కథతో రూపొందుతున్న చిత్రమిది. అనుకున్నట్టుగానే ఈ సినిమా విడుదలని, రామ్‌చరణ్ 'గేమ్ ఛేంజర్' కోసం వాయిదా వేశారు. రామ్‌చరణ్ కథానాయకుడిగా నటించిన 'గేమ్ ఛేంజర్' సంక్రాంతి సందర్భంగా విడుదల కానుంది. ముందుగా ఈ సినిమాని క్రిస్మస్‌కు విడుదల చేయాలనుకున్న విషయం తెలిసిందే. కానీ పంపిణీదారుల కోరిక మేరకు సంక్రాంతికి వాయిదా వేస్తున్నట్టు నిర్మాత దిల్‌రాజు ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ మూడేళ్లుగా నిర్మాణంలో ఉన్న భారీ బ్జడెట్ చిత్రమిది. అంచనాలున్న ఇలాంటి సినిమాలు క్రిస్మస్ కంటే సంక్రాంతికి వస్తేనే బాగుంటుందని నాతో సహా పంపిణీదారులంతా భావించాం. ఇదే విషయాన్ని కథానాయకుడు చిరంజీవితోనూ, యు.వి.క్రియేషన్స్ నిర్మాతలు వంశీ, ప్రమోద్, విక్రమ్‌తోనూ పంచుకున్నాం. వాళ్లు సానుకూలంగా స్పందించి, సంక్రాంతికి విడుదల చేయాలనుకున్న 'విశ్వంభర'ని వాయిదా వేశారు. 'గేమ్ ఛేంజర్' కోసం వాళ్లు తీసుకున్న ఈ నిర్ణయానికి కృతజ్ఞతలు' అన్నారు. శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న 'గేమ్ ఛేంజర్' వచ్చే ఏడాది జనవరి 10న విడుదల కానుంది. ఇందులో రామ్‌చరణ్‌కి జోడీగా కియారా అడ్వాణీ నటించారు. ఇకపోతే బాలకృష్ణ 109వ చిత్రం సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. బాబీ కొల్లి దర్శకత్వంలో... సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై తెరకెక్కుతున్న ఈ సినిమా పేరుతోపాటు, టీజర్‌ని దీపావళికి విడుదల చేయనున్నట్టు చిత్రబృందం తెలిపింది. దసరా సందర్భంగా ఓ పోస్టర్‌ని విడుదల చేశారు. అందులో బాలకృష్ణ గుర్రంపై స్వారీ చేస్తూ, రాజసంతో కనిపించారు. బాలకృష్ణ శైలి మాస్, యాక్షన్ అంశాలతో రూపొందుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బాలకృష్ణ - బోయపాటి శ్రీను మరోసారి చేతులు కలుపుతున్నారు. విజయవంతమైన ఈ కలయికలో నాలుగో చిత్రం ఈ నెల 16న ప్రారంభం కానుంది. 'సింహా', 'లెజెండ్', 'అఖండ' తర్వాత రూపొందుతున్న ఈ సినిమాని 14 రీల్స్ ప్లస్, ఎమ్.తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మాతలు. ఇకపోతే పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'హరిహర వీరమల్లు' పనులు చకచకా సాగుతున్నాయి. ఇటీవలే ఈ సినిమా చిత్రీకరణ పునః ప్రారంభమైన సంగతి తెలిసిందే. హాలీవుడ్ యాక్షన్ కొరియోగ్రాఫర్ నిక్ పావెల్ నేతృత్వంలో భారీ యుద్ధ సన్నివేశాల్ని తెరకెక్కించారు. ఈ నెల 14 నుంచి మరో షెడ్యూల్ ఆరంభం కానుంది. ఈ సినిమా కోసం పవన్‌కల్యాణ్ ఓ పాట పాడారు. ఆ పాటని త్వరలోనే విడుదల చేయనున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి.

# కంగువా డబ్బింగ్‌లో ఎఐ ఉపయోగం

## నిర్మాత కేఈ జ్ఞానవేల్ ఆసక్తికర విషయం వెల్లడి




సూర్య ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'కంగువా' శివ దర్శకత్వంలో రూపొందుతుంది. నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఫాంటసీ యాక్షన్ ఫిల్మ్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా గురించి నిర్మాత కేఈ జ్ఞానవేల్ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. తాజాగా ఎక్స్ వేదికగా నెటిజన్లతో ముచ్చటించిన ఆయన 'కంగువా'లో ఏఐని ఉపయోగించినట్లు చెప్పారు. 'కంగువా'ను ఏకంగా 8 భాషల్లో ఒకేసారి రిలీజ్ చేయనున్న సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన నిర్మాత ఓ విషయం పంచుకున్నారు. తమిళ వెర్షన్‌కు సూర్య డబ్బింగ్ చెప్పగా.. మిగతా భాషల్లో ఏఐ సాయంతో డబ్బింగ్ పనులు పూర్తి చేయనున్నాం. డబ్బింగ్ పనుల కోసం కోలీవుడ్‌లో ఏఐని ఉపయోగించడం ఇదే తొలిసారి. ఇటీవల విడుదలైన 'వేట్టయన్'లో అమితాబ్‌బచ్చన్ వాయిస్‌లో మార్పుల కోసం ఏఐను ఉపయోగించారు. ఇప్పుడు పూర్తిగా డబ్బింగ్ కోసం మేం దీన్ని ప్రయోగిస్తున్నాం. ఇది విజయవంతమవుతుందని భావిస్తున్నాం. ఈ చిత్రం అన్ని ప్రధాన భారతీయ భాషలతో పాటు ఇంగ్లిష్, ఫ్రెంచ్, స్పానిష్‌లలో విడుదల కానుంది. చైనీస్, జపనీస్ విడుదల తేదీలను కూడా త్వరలోనే ప్రకటిస్తాం అని నిర్మాత జ్ఞానవేల్ చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రూ.1000 కోట్ల కలెక్షన్స్ చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు నిర్మాత ఇటీవల చెప్పారు. పార్ట్ 2, పార్ట్ 3 కథలు సిద్ధంగా ఉన్నాయని.. పార్ట్ 1 విజయం ఆధారంగా వాటిని తెరకెక్కించేలా ప్లాన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సినిమా సూర్యని మరో స్థాయికి తీసుకెళ్తుందని నమ్ముతున్నట్లు చెప్పారు. యాక్షన్‌తోపాటు ఎమోషన్స్‌కు ఇందులో అధిక ప్రాధాన్యం ఉందన్నారు. త్రీడీలోనూ అలరించనున్న ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. కంగ అనే ఓ పరాక్రముడి కథతో ఈ సినిమా సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇందులో సూర్య ఆరు భిన్నమైన అవతారాల్లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. దిశా పఠానీ కథానాయిక. బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. జగపతి బాబు, యోగిబాబు, కోవై సరళ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# కెరీర్ ప్రారంభంలో అనేక ఒడిదుడుకులు



ప్రభాస్ మూవీలో నా బదులు కాజల్ ఎంపిక అలనాటి విషయాలను పంచుకున్న నటి రకుల్ ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చి గుర్తింపు తెచ్చుకున్నారు నటి రకుల్ ప్రీత్ సింగ్. తన కెరీర్ ప్రారంభంలో ఎన్నో అవకాశాలు కోల్పోయానని చెప్పిన రకుల్.. గతంలో ప్రభాస్ సినిమా నుంచి తనను తొలగించడం గురించి మరోసారి మాట్లాడారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రభాస్ సినిమాలో తన స్థానంలో కాజల్‌ను తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రభాస్ సరసన ఓ సినిమాలో నాకు అవకాశం వచ్చింది. ఒక షెడ్యూల్‌ను కూడా చిత్రీకరించారు. అప్పుడు నేను దిల్లీలో చదువుకుంటున్నా. దీంతో షెడ్యూల్ పూర్తి కాగానే తిరిగి దిల్లీ వెళ్లిపోయా. అక్కడికి వెళ్లాక రెండో షెడ్యూల్ కోసం ఎన్ని రోజులైనా ఫోన్ రాలేదు. నా స్థానంలో కాజల్‌ను తీసుకున్నట్లు తర్వాత తెలిసింది. నాకు కనీస సమాచారం ఇవ్వకుండా ఆ సినిమా నుంచి తొలగించేశారు. అప్పటికే ప్రభాస్- కాజల్‌ల కాంబినేషన్‌లో ఓ సినిమా వచ్చి మంచి విజయం సాధించింది. దీంతో మరోసారి ఆ జోడి రిపీట్ అయితే బాగుంటుందని భావించిన చిత్రబృందం నన్ను తొలగించి తనను తీసుకుంది. సినిమా అనేది ఓ వ్యాపారం.. ఇందులో కొత్తగా పరిశ్రమకు వచ్చిన అమ్మాయిలకు ఇలా జరగడం సహజమే. నాకు ఎన్నోసార్లు ఇలా జరిగింది. ఒక అవకాశం పోయినా.. దానికి మించింది మన కోసం ఎదురుచూస్తుంటుందని నేను భావిస్తా అని రకుల్ చెప్పారు.

గతంలోనూ రకుల్ నెపోటిజం కారణంగా తనకు అవకాశాలు రాలేదని వెల్లడించారు. సినిమా ఛాన్స్‌లు కోల్పోవడం జీవితంలో ఓ భాగం. నాకు దక్కని వాటి గురించి ఆలోచించి సమయం వృథా చేసుకోను. ఏం చేస్తే నేను వ్యక్తిగతంగా ఎదుగుతానో దానిపై శ్రద్ధ పెడతాను. ఒక స్టార్ కిడ్‌కు లభించినంత సులభంగా మిగతా వారికి ఛాన్స్‌లు రావు. అదంతా వారి తల్లిదండ్రుల కష్టం అని రకుల్ వివరించారు. ప్రస్తుతం అజయ్‌దేవగణ్ జంటగా రకుల్‌ప్రీత్ సింగ్ 'దే దే ప్యార్ దే 2'లో నటిస్తున్నారు. విజయవంతమైన 'దే దే ప్యార్ దే'కి కొనసాగింపుగా అన్షుల్ శర్మ దీన్ని తెరకెక్కిస్తున్నారు. వచ్చే ఏడాది మార్చిలో ఇది విడుదల కానుంది.

# ప్లాస్టిక్ వాడకం తగ్గించమంటే తప్పు పడతారా



ఎందుకింత నెగెటివీటూ అంటూ అనన్న నాగళ్ల ప్రశ్న

నటి అనన్యా నాగళ్ల సోషల్ మీడియాలో షేర్ చేసిన ఓ వీడియోకు వస్తోన్న విమర్శలపై ఆమె స్పందించారు. ఎందుకింత నెగటివిటీ అంటూ అసహనాన్ని వ్యక్తంచేశారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించమని ఇటీవల నేనొక వీడియో షేర్ చేశా. దాన్ని కొందరు తప్పుబడుతూ విమర్శించారు. ఏదో చిన్న విషయం చెప్పా. నచ్చితే చేయండి.. లేకపోతే లేదు. ఎందుకింత నెగిటివిటీ అని ప్రశ్నించారు. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారింది. ఇటీవల ఆమె స్టా లేకుండా కొబ్బరి బొండం నీళ్లు తాగుతూ కనిపించారు. సాధారణంగా నేను స్టీల్ స్టా వెంట తెచ్చుకుంటాను. అది లేని పక్షంలో ఈ విధంగా కొబ్బరినీళ్లు తాగుతా. ఎ÷--లాస్టిక్ వాడకాన్ని కాస్త తగ్గిద్దాం. చిన్న చిన్న పనులే పెద్ద మార్పులకు శ్రీకారం చుడతాయని రాసుకొచ్చారు. దీనిని చూసిన పలువురు నెటిజన్లు ఆమె అభిప్రాయాన్ని తప్పుబట్టారు. 'మీ పక్కన ఉన్న ఆవిడకు ముందు చెప్పండి. ఆమె స్టాత్రో తాగుతున్నారని కామెంట్స్ చేశారు. నెటిజన్ల కామెంట్‌లకు అనన్యా కౌంటర్ ఇచ్చారు. ఖమ్మం ప్రాంతానికి చెందిన అనన్య నాగళ్ల 2019లో విడుదలైన 'మల్లేశం'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. తొలి చిత్రంతోనే ఆదరణ సొంతం చేసుకున్నారు. 'ప్లే బ్యాక్', 'వకీల్‌సాబ్', 'శాకుంతలం' వంటి చిత్రాల్లో నటించారు. ఆమె నటించిన 'పొట్టేల్' అక్టోబర్ 25న విడుదల కానుంది.

Edited, Printed Published & Owned by KUKKLA RAJU, Printed at: VARNITHA PRINTING PRESS, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: KUKKLA RAJU. RNI NO TELTEL/2022/82307 Cell: 9032191112 Email: telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net